టూ వీలర్ మెకానిక్‌లో పురుషులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పురుషులకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా టూ వీలర్ మెకానిక్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి కల్పనా శిక్షణ కేంద్రం డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్ తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని వారు ఈ శిక్షణకు అర్హులు కాదన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి 18 నుంచి 45 ఏండ్ల వయస్సు గలవారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు విద్యార్హత గల సర్టిఫికెట్లు తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డ్, 4 పాస్ ఫొటోలతో సంగారెడ్డిలోని స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. దరఖాస్తులను 9704446956, 9490129839కు వాట్సాప్ కూడా చేయవచ్చు అన్నారు. అక్టోబర్ 21 నుంచి నెల రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో వసతి, భోజనం పూర్తిగా ఉచితం అన్నారు. మెదక్, సంగారెడ్డి జిల్లా వాసులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. యువకులకు టూ వీలర్ మెకానిక్‌లో నైపుణ్య శిక్షణతో పాటు వ్యాపార నిర్వహణ, అభివృద్ధి ఖాతాల నిర్వహణ, సంభాషణ నైపుణ్యాల్లో శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత టూ వీలర్ మెకానిక్ కిట్టు ఇస్తారన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

బుధవారం | 16 అక్టోబర్ 2024 | www.navatelangana.com

గడ్డపోతారంలో పీసీబీ అధికారుల తనిఖీ



నవతెలంగాణ-జిన్నారం : మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామికవాడలో పీసీబీ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. వర్షం మాటున పరిశ్రమల నుంచి తరచూ ఇక్కడ కాలుష్య జలాలు వదులు తున్నారని స్థానికులు అనేకసార్లు కాలుష్య నియం త్రణ మండలికి ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో స్థానికంగా మూతపడిన పరిశ్రమ సమీపం లో పీసీబీ అధికారులు సిపేజికి సంబంధించిన పరిస్థితిని పరిశీలించారు. రామచంద్రపురం కాలుష్య నియంత్రణ మండలి విభాగానికి చెందిన సైంటిస్ట్ రవీందర్‌తో పాటు తదితరులు నమూనాలు సేకరిం చినట్టు గడ్డపోతారం పారిశ్రామికవాడ స్థానికులు చెప్పారు. కాగా ఈ విషయమై రామచంద్రపురం కాలుష్య నియంత్రణ మండలి విభాగం ఎన్విరాన్మెంటల్ బోర్డు ఇంజనీర్ కుమార్ పాటక్‌ను వివరణ కోరగా.. స్థానికులుపొల్యూషన్ సంబంధించి అధికారుల దృష్టికి తీసుకురాగా.. అధికారులు పరిశీలించినట్టు చెప్పారు.

నేడు దామోదర్ రాజనర్సింహ రాక

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామంలో నేడు(బుధవారం) మధ్యాహ్నం 2:00 గంటలకు జరగనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ హాజరుకా నున్నారు. అలాగే ఎంపీ సురేష్‌కుమార్ షేట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞత కృతజ్ఞతల సభ ఉంటుందని స్థానిక నాయకులు తెలిపారు. కాబట్టి నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, తాజా మాజీ సర్పంచ్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

తాగునీటి ట్యాంకులు క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి



నవతెలంగాణ-జోగిపేట

తాగునీటి ట్యాంకులు క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని ట్రెయినీ కలెక్టర్ మనోజ్ సూచించారు. అందోల్ మండల పరిధిలోని నాదులాపూర్, కోడెకల్, తాడ్మానూర్ గ్రామాలను మంగళవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో అంగన్వాడీ పాఠశాలలు, గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. నాదలాపూర్‌లోని హెల్త్ సెంటర్లో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. నదులపూర్ లోని హెల్త్ సెంటర్ ను సందర్శి ంచారు. అంగన్వాడి కేంద్రాల్లో క్రమంతప్పకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో రాజేష్, ఎంపీవో అశోక్ తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శిగా యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

స్థానిక కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్యనగర్, బాబాన గర్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) మహాసభలో పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శిగా ఎం.యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏరియా కమిటీ సభ్యులుగా బాల్‌రాజు, శ్రీనివాస్, ప్రభాకర్, మహేష్, శోభ సువర్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. ఈ మహాసభలో కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సంగారెడ్డి పట్టణంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, మెడికల్ కళాశాల పూర్తి చేసి ఎమ్మారై స్కానింగ్ ఏర్పాటు చేయాలని, సంగారెడ్డి పట్టణంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనే అనేక సమస్యలపై తీర్మానాలు చేసినట్టు చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ఇందిరమ్మ కమిటీ ఏర్పాటులో మార్గదర్శకాలను పాటించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇందిరమ్మ కమిటీ ఏర్పాటులో మార్గదర్శకాలను పాటించాలని బీఆర్ ఎస్ మండలాధ్యక్షులు చక్రపాణి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి ఎంపీడీఓ యాదగిరిరెడ్డికి మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నాగరాజ్ గౌడ్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ కమిటీ ఏర్పాటులో మార్గదర్శకాలు పాటించడం లేదని మండిపడ్డారు. మార్గదర్శకాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-రాయికోడ్

జహీరాబాద్‌లో ఈనెల 19, 20 తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ దశరథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు అల్లాపూర్‌లో మంగళవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు 2 లక్షల రుణాలు మాఫీ చేస్తామని మేనిఫె స్టోలో చెప్పి.. ఇప్పటివరకు అందరికీ మాఫీ చేయకపోవడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. వెంటనే రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామన్నారు.

నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట : సిద్దిపేట అంబేద్కర్ నగర్ పంచముఖి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మీద, ఇక్కడి ప్రజల మీద అమ్మవారి దీవెనలు ఉండాలని కోరుకుంటున్నానని, సిద్దిపేట అంటేనే నెంబర్ వన్, ఇకమీదట కూడా నెంబర్ వన్‌గా ఉండాలని, మీ అందరి సహకారంతో అభివృద్ధిలో ఆదర్శంగా ఉందామన్నారు. అంబేద్కర్ నగర్ అభివృద్ధి కోసం, సిద్దిపేట అభివృద్ధి కోసం నా చివరి శ్వాస వరకు కృషి చేస్తానన్నారు. ఇంత గొప్పగా ఈ వేడుక నిర్వహించిన కనకరాజు బృందానికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

సన్నాలు తక్కువే

- మెదక్‌లోనే అత్యధికంగా లక్ష ఎకరాల్లో సన్నల సాగు
- ఉమ్మడి జిల్లాలో సన్నలు 210559 ఎకరాలు...
- దొడ్డు రకం వరి 564780 ఎకరాల్లో సాగు
- సన్న వడ్లను గుర్తించేందుకు ప్రత్యేక పరికరాలు
- క్వింటాల్‌కు రూ.500 బోనస్ అదనం
- గ్రేడ్ ఎ రకానికి రూ.23200, సాధారణ రకానికి రూ.2300
- వర్షాలతో వరి కోతలకు ఇబ్బందులు
- ఆరుబయటే కొనుగోలు కేంద్రాలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు





ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వరి కోతలు షురూ కావడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి సాగులో సన్న రకాల శాతం నామమాత్రంగానే ఉంది. దొడ్డు వడ్లనే అధికంగా సాగు చేశారు. మెదక్ జిల్లాలో మాత్రం అత్యధికంగా లక్ష ఎకరాల వరకు సన్నలు సాగయ్యాయి. వరి కోత పనులకు వర్షాలు ఆటంకంగా మారడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆరుబయటే ధాన్యం కొనుగోలు కేంద్రాలుండడంతో ధాన్యం ఆరబోసుకోవడం కష్టంగా మారింది. ఈ సారి సన్న ధాన్యానికి అధనంగా రూ.500 బోనస్ చెల్లించనున్నారు. సన్న రకం వడ్లను గుర్తించేందుకు ప్రత్యేకమైన పరికరాల్ని కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. దొడ్డు, సన్న వడ్లను వేర్వేరుగా తరలించేందుకు రవాణా ఏర్పాటు చేశారు.

జిల్లా	కొనుగోలు కేంద్రాలు	వరి సాగు	సన్న రకం సాగు
మెదక్	463	297339	104974
సంగారెడ్డి	183	110000	41585
సిద్దిపేట	417	368000	64000
మొత్తం	1063	775339	210559

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో వరే ప్రధాన పంటగా ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 775339 ఎకరాల్లో వరి పంట సాగైంది. ఇందులో సన్న రకం 210559 ఎకరాల్లో దొడ్డు రకం 564780 ఎకరాల్లో సాగైంది. మూడు జిల్లాల్లో కలిపి ధాన్యం కొనుగోలు కోసం 1063 కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే కొన్ని చోట్ల కేంద్రాల్ని ప్రారంభించారు. సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో వరి అత్యధికంగా సాగవ్వగా సంగారెడ్డి జిల్లాలో మాత్రం పత్తి తర్వాత రెండో పంటగా వరి సాగైంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వరి సాగుకు ఇబ్బంది కల్గింది. ఆ తర్వాత కురిసిన వర్షాలతో చెర్వులు, రిజర్వాయర్లకు నీరు చేరడంతో అంచనా మేరకు వరి సాగైంది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు రైస్ మిల్లులకు అలాట్‌మెంట్ చేశారు. 48 గంటల్లో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించనున్నట్లు కలెక్టర్లు పేర్కొంటున్నారు. రిజిస్టర్ల నిర్వహణను పకడ్బందిగా చేసేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ముందే అవగాహన కల్పించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, వేయింగ్ మిషిన్స్, ప్లాడీ క్లీనర్లు వంటి సదుపాయాలు కల్పించనున్నారు.

సన్నల సాగు తక్కువే

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో సాగైన వరి పంట వివరాల్ని పరిశీలిస్తే... అతి తక్కువే అన్ని చెప్పాలి. మూడు జిల్లాల్లో కలిపి 210559 ఎకరాల్లో మాత్రమే సన్న రకం వరి సాగైంది. మెదక్ జిల్లాలో 297339 ఎకరాల్లో వరి పంట వేయగా అందులో సన్న రకం 104974 ఎకరాలు, దొడ్డు రకం 192365 ఎకరాల్లో సాగైంది. మెదక్ జిల్లాలో మాత్రమే సన్న రకం వరి సాగు అధికంగా ఉంది. సంగారెడ్డి జిల్లాలో 1.10 లక్షల ఎకరాల్లో వరి సాగవ్వగా సన్న రకం మాత్రం కేవలం 41585 ఎకరాల్లో మాత్రమే వేశారు. సిద్దిపేట జిల్లాలో 3.68 లక్షల ఎకరాల్లో వరి పంట సాగైంది. అందులో సన్న రకం మాత్రం 64 వేల ఎకరాల్లోనే సాగైంది. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో కేవలం 20 శాతమే సన్న రకం వరి సాగు అయ్యింది.

1063 కొనుగోలు కేంద్రాలు

ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించే ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 1063 కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కేంద్రాల్ని ప్రారంభించారు. మెదక్ జిల్లాలో 463 కొనుగోలు కేంద్రాలకుగాను 93 కేంద్రాల్లో సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు. ఐకేపీ ఆధ్వర్యంలో 160, పీఏసీఎస్ 284, సివిల్ సప్లయి డీఎం 7, ఎఫ్‌పీఓ 12 కేంద్రాల్ని ఏర్పాటు చేయనుంది. వీటిల్లో రైతుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వరకు సేకరించాలని నిర్ణయించారు. జిల్లాలో ఉన్న 109 రైస్ మిల్లులకుగాను 66 మిల్లుల్ని బ్లాక్ లీస్ట్‌లో పెట్టడంతో 43 రైస్ మిల్లులకు ధాన్యాన్ని అలాట్ చేశారు. వీటికి 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తరలించనున్నారు. మరో 2.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇతర జిల్లాలకు తరలించనున్నారు. సిద్దిపేట జిల్లా 417 కొనుగోలు కేంద్రాల ద్వారా 5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యాన్ని సేకరించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో 183 కొనుగోలు కేంద్రాలకు గాను సన్నల కొనుగోలు కోసం 26 కేంద్రాలు పెట్టనున్నారు. జిల్లా వ్యాప్తంగా 2.11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అంచనా వేశారు.

సన్నలకు రూ.500 బోనస్

ఈ సీజన్ నుంచి సన్న ధాన్యానికి అదనంగా క్వింటాల్‌కు రూ.500 చెల్లించనుంది. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి మద్దతు ధర రూ.2320 ఉండగా సాధారణ రకానికి రూ.2300 ధర నిర్ణయించారు. సన్న ధాన్యానికి అదనంగా రూ.500 కలిపి చెల్లించనున్నారు. మూడు జిల్లాల్లో కలిపి 2 లక్షల ఎకరాల్లో సన్నలు సాగైనందున ఆ మేరకు మార్కెట్లకు వచ్చే ధాన్యానికి బోనస్ ఇవ్వనున్నారు. సన్న రకం వడ్లను గుర్తించేందుకు కొత్తగా గ్రెయిన్ కాలిపర్స్, డయల్ మైక్రో మీటర్లను ఏర్పాటు చేస్తారు. వాటి ద్వారా నిర్ధారించిన తర్వాతనే సన్నల కొనుగోలు చేస్తారు. ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి ఒచీ(ఇ-కోర్సు) 1,2,3,4, అని, సన్న రకానికి ఒచీ(ా -సన్నాలు) 1,2,3,4 అని కోడ్‌ను కేటాయిస్తారు. ఈ కోడ్‌ను ప్రతి ధాన్యం బస్తాపై ఉంచుతారు. దొడ్డు రకం ధాన్యానికి పచ్చ ధారం, సన్న రకం ధాన్యానికి ఎర్రధారం ఉంచుతారు. రెండు రకాల ధాన్యాన్ని వేర్వేరుగా తరలించేందుకు రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు.

కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాల్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఆదేశించారు. అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్, క్యాలిబర్‌లు, చెక్‌పోస్టులు, టోకెన్ జారీలు, వేయింగ్ మిషన్లు, ప్యాడీక్లీనర్లు ఏర్పాటు చేయనున్నారు. రైతులకు తాగునీరు, నీడ వంటి సదుపాయాలు కూడా కల్పించాలని ఆదేశించారు.

ఆరుబయటే కొనుగోళ్లు

ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ కూడా ఆరుబయటే కొనసాగుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఎక్కడ ఉంటే అక్కడ రైతులు ధాన్యం రాసులు పోస్తారు. వాటిని అక్కడే కాంట వేస్తున్నారు. ఆరుబయటే ధాన్యం కేంద్రాలుండడంతో రైతులు పోసిన రాసులు వర్షానికి తడుస్తున్నాయి. తేమ శాతం 17 ఉంటే తప్ప కొనుగోలు చేయరు. దీంతో ధాన్యం ఆరబోసుకోవాలి. వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడుస్తుంది. అదే విధంగా వరి కోతల పనులకు కూడా వర్షాలు ఆటంకంగా మారాయి. తడితప్పిన పొలాల్లో వర్షపు నీరు చేరడంతో మిషన్లు వెళ్లడంలేదు. చైన్ మిషన్‌తో కోత కోస్తే అదనపు ఖర్చు అవుతుంది. మార్కెట్లలో సరిపడ టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

ఆలుగడ్డ సాగు రైతులకు అవగాహనా శిబిరం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆలుగడ్డను సాగు చేసుకునే రైతులు కొన్ని సూచనలు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చు అని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత అన్నారు. మండలంలోని రాయిపల్లి రైతువేదిక హుగ్గెల్లి వద్ద ఏరువాక కేంద్రం-సంగుపేట్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఆలుగడ్డ పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, చీడ పీడల నివారణపై శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ.. ఆలుగడ్డ పంటలో రకాల ఎంపిక, విత్తన శుద్ధి, విత్తే పద్ధతి, ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గురించి వివరించినట్టు చెప్పారు. ప్రధానంగా విత్తిన పంట మొలిచిన తర్వాత మొక్కలపై ఎగదోసె పద్ధతి (ఎర్తింగ్ అప్) వల్ల నీరు గాలి బాగా అంది.. పెరిగిన దుంపను సూర్యరష్మి నుంచి కాపాడుతుందన్నారు. తద్వారా నాణ్యంగా ఉండడంతో మార్కెట్లో మంచి రేటు లభిస్తుందన్నారు. సంగుపేట్ సమన్వయ కర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ.. పంట విత్తేటప్పుడు దుంప ముక్కలను కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లేదా 25-30 గ్రాముల మిథైల్ ఇథాక్సీ మెర్క్యూరిక్ క్లోరైడ్ 10 లీటర్ల నీటికి కలిపిన ద్రావణంలో 2-5 నానబెట్టి నీటికి కలిపి అనగా ఎకరాకు 6-8 క్వింటాళ్ల విత్తనాన్ని 3-5 నిమిషాలు ఉంచి విత్తుకోవాలన్నారు. ఈ మధ్య కాలంలో పంటలో అక్కడక్కడ ఆకులు వడలి పోయినట్టు ఉండి గిడసబారి దుంప పరిమాణం తగ్గడం గమనించినట్టు చెప్పారు. ఈ లక్షణాలు ఆకుతినే, దుంప తొలిచే పురుగు వల్ల వస్తాయన్నారు. దీని నివారణకు ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజయేట్ 0.4 గ్రా. లేదా క్లోరంట్రినిలిప్రోల్ 0.3 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. సోయాబీన్ పంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు.. కోత అనంతర జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల వ్యవసాయ అధికారి లావణ్య, మొగుడంపల్లి మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

జిల్లా అధికారుల నేతృత్వంలో త్వరలోనే రాజోలలో సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్

గత కొన్ని నెలలుగా వివాదాస్పదంగా మారిన రాజోల గ్రామంలోని ప్రభుత్వ ప్రవేట్ స్థల వివాదాన్ని పరిష్కరించడానికి అతి త్వరలోనే సర్వే చేపడతామని మండల తహసిల్దార్ భూపాల్ తెలిపారు. మంగళవారం ఉదయం రాజోల గ్రామంలో సర్వేయర్ లాల్‌సింగ్, ఆర్ఐ శ్యామ్‌రావులు స్థానిక హద్నూర్ పోలీస్‌ల రక్షణ మధ్య సర్వే కొనసాగించారు. ఈ సర్వే కొనసాగి స్తుండగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, రైతులు సర్వే ఆపాలని అడ్డుపడ్డారు. గతంలో సైతం సర్వే చేసినా.. ఎలాంటి పరిష్కారం దక్కలేదన్నారు. జిల్లా సర్వే అధికారులతో సర్వే చేయించాలన్నారు. అదే సమయంలో గ్రామానికి చెందిన మరికొందరు వ్యక్తులు, రైతులు సర్వేను యథావిధిగా కొనసాగించాలని పట్టుబట్టారు. ఎట్టకేలకు స్థానిక తహసిల్దార్ భూపాల్, సర్వే అధికారులు, గ్రామానికి చెందిన రైతులుతో చరవాణిలో మాట్లాడుతూ.. ఈ వివాదాస్పద సమస్యను జహీరాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, మరో మూడు, నాలుగు రోజుల్లోనే ఆర్డిఓ ఆదేశం మేరకు త్వరలోనే జిల్లా సర్వే అధికారులతో సర్వే చేపడతామన్నారు. అంతవరకు గ్రామానికి చెందిన ఇరు వర్గీయులు సమన్వయంతో వ్యవహరించాలని, వివాదాస్పద స్థలం నుంచి గ్రామానికి చెందిన రైతుల రాకపోకలను అడ్డుపడకూడదని సూచించారు.

బాలసదన్‌లో జాతీయ బాలికల దినోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర ఆదేశాలతో స్థానిక బాలసదన్‌లో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు ముఖ్య అతిథిగా హాజరైన బి.రమేష్ మాట్లాడుతూ.. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. బాలిక, శిశువు గురించి, అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహంల గురించి అవగాహన కల్పించినట్టు తెలిపారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయ పరమైన విషయాల్లో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని.. ఏదైనా న్యాయ సహాయం కావాలంటే సంగారెడ్డిలోని న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఈ సదస్సులో డీడబ్ల్యూఓ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట నుంచి పాదయాత్ర



నవతెలంగాణ-సదాశివపేట : మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానిమాత దర్శనానికి పట్టణంలోని గురునగర్ కాలనీలో గల శ్రీ భవాని మాత ఆలయ కమిటీ సభ్యులు అంజన్న, సంజీవ్‌కుమార్, సతీష్, రాజు పటేల్, సంగమేశ్వర్ తదితరులు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారు. వారం రోజుల పాటు ఈ పాదయాత్ర కొనసాగుందన్నారు. గత కొన్నేండ్లుగా ఈ పాదయాత్ర చేస్తున్నామన్నారు.

పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదని, వంట చేయడం ఒక నైపుణ్యమని, స్త్రీ-పురుష భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ అది అవసరమేనని వక్తలు స్పష్టీకరించారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాద్-లోని కుకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 'మాస్టర్ చెఫ్' పోటీలను ఆద్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించారు.గీతం ఆతిథ్య విభాగం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, పాకశాస్త్ర కళల గురించి అవగాహన పెంచడానికి, లింగ భేదం లేకుండా అందరూ వంటను ఒక నైపుణ్యంగా అలవరచుకోవడానికి ప్రయత్నించారు. విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సృజనాత్మకత, సమష్టి కృషి, పాకశాస్త్ర నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పోటీ ఒక వేదికగా తోడ్పడింది. గీతం పాకశాస్త్ర నిపుణుల మార్గదర్శనంలో, ఈ పోటీలలో పాల్గొన్న వారు కేవలం వంటకాల రుచిపై మాత్రమే కాకుండా, వారిలోని సృజనాత్మకత, పోషకాహార పరిజ్ఞానాలను కూడా ప్రదర్శించారు.గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రధాన చెఫ్, ఆతిథ్య విభాగం సిబ్బంది తదితరులు ఉల్లాసభరితమైన, ఆకర్షణీయమైన వాతావరణాన్ని పెంపొందించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు.

జర్నలిస్టుల ఇంటి స్థలాల దరఖాస్తు గడువు పొడిగింపు



నవతెలంగాణ-సంగారెడ్డి

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలను అందించడమే లక్ష్యంగా స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును మరో ఐదు రోజుల పాటు పొడిగించినట్టు తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. అనేక ప్రాంతాల్లో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందలేదని, ఈ కారణంగా వారికోసం రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైజల్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ సూచన మేరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని వెల్లడించారు. అయితే ముందు అనుకున్న ప్రకారం ఈనెల 15తో ఈ గడువు ముగు స్తుండగా, మరో ఐదు రోజుల పాటు పొడిగించడం జరిగిం దన్నారు. జర్నలిస్టు సోదరులు ఎవరూ కూడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. గడువు పెంచినందున తమ దరఖాస్తులను జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు అనిల్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ తో పాటు, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దిఖీ, రాష్ట్ర హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్‌కు గాని ఇవ్వవచ్చన్నారు. నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్చెరు, జోగిపేట ప్రాంతాల ప్రెస్ క్లబ్ బాధ్యులకు గాని, ఆయా ప్రాంతాల రాష్ట్ర, జిల్లా నాయకులకు గాని దరఖాస్తులను అందజేయాల్సిందిగా యాదగిరి కోరారు.

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నవతెలంగాణ-తొగుట

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని గుడికందుల గ్రామంలో చోటు చేసుకుంది. మంగళవారం మిరుదొడ్డి ఎస్ఐ బోయిని పర్శ రాములు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గోరిట గురువా రెడ్డి (52) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన వ్యవసాయ భూమిలో వర్షాకాలంలో మొక్క జొన్న పంట సాగుచేశాడు. నూర్పిడి పూర్తి అవడంతో అదే భూమిలో పొద్దు తిరుగుడు విత్తనం పెట్టారు. అందులో స్ప్రింక్లర్ పైపులతో పంట భూమిని పార బెట్టేందుకు పైపులు సరి చేస్తున్న సమయంలో స్ప్రింక్లర్ ఐరన్ పైపు వ్యవసాయ బోర్లకు వెళ్లే ఎల్టీ విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై గురువారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. శవాన్ని పంచనామా చేసి పోసుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతు మృతి



(ఫైల్)

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే రైతు గోరింట గురువారెడ్డి మృతి చెందాడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ భూమిలో విద్యుత్ వైర్లు మనిషికి అందే విధంగా చాలా కిందికి వేలాడుతూ ఉన్నాయని, ఈ విషయాన్ని గురువారెడ్డి విద్యుత్ ఏఈకి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యుత్ వైర్లకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పదేపదే విజ్ఞప్తి చేసినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. గురువారెడ్డి విద్యుత్ షాక్‌కు గురై పడిపోగానే అక్కడే ఉన్న అతని భార్య వెళ్లి అతన్ని పట్టి లేపేందుకు ప్రయత్నం చేయగా ఆమె సైతం విద్యుత్ షాక్‌కు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మళ్లి ఇలాంటి సంఘటనలు జరుగకుండ విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల చనిపోయిన గురువారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు...

స్వాతంత్ర సమరయోధుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు లింగమయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్ మంగళవారం లింగమయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. లింగమయ్య కుమారులు విఠల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మురళి గౌడ్, గోపి గౌడ్ మనుమడు రవీందర్ గౌడ్‌లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, ఖజాపష, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సంఘం రేడియో 16వ వార్షికోత్సవం

నవతెలంగాణ-ఝరాసంగం



మండలంలోని మాచ్నూర్ శివారులో గల డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంఘం రేడియో వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది కేకులు కట్‌చేసి స్వీట్లు పంచుకొని వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం రేడియో నిర్వాహకులు జనర్ నర్సమ్మ, అల్గోల్ నర్సమ్మపూలమ్మలు మాట్లాడుతూ.. 16 ఏండ్లుగా సంఘం రేడియో కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సహకారం లేకపోయినప్పటికీ సామాన్య ప్రజల కోసం రేడియో కార్యక్రమాలను చేపట్టి చైతన్యం తేవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ఆదుకున్నట్లయితే ఈ రేడియో కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ సంస్థ సిబ్బంది మంజుల, రోజమ్మ, మమత, చుక్కమ్మ చిన్న నర్సమ్మ, నర్సింలు, ప్రహ్లాద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం దరఖాస్తు పొడిగింపు

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు (ఎస్‌సి) చెందిన అభ్యర్థులకు 2024-2025 సంవత్సరానికి సంబంధించి.. విదేశాలలో విద్యా అభ్యసించడానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి దరఖాస్తు తేదిని 29.10.2024 వరకు పొడగించినట్టు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు టి. అఖిలేష్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని అర్హులైన షెడ్యూల్డ్ కులాలకు (ఎస్.సి) విద్యార్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ http://telanganaepass.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గిరిజన గురుకుల సంక్షేమ న్యాయ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ న్యాయ కళాశాలలో బీఏ, ఎల్ఎల్‌బి (5 వైడిసి) మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి, టీజీ లా సెట్ - 2024 అర్హత పొందిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో అక్టోబర్ 19న నేరుగా సంగారెడ్డిలోని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ న్యాయ కళాశాల, అడ్మిషన్లు పొందవచ్చన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులే అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 8074582331ను సంప్రదించాలన్నారు.

సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరులో నిర్వహించిన సీపీఐ(ఎం) ఏరియా ద్వితీయ మహాసభలో నూతనకమిటీని ఎన్నుకున్నారు. పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శిగా బీ.నాగేశ్వరరావు, ఏరియా కమిటీ సభ్యులుగా పి పాండురంగారెడ్డి, ఎండి వాజిద్ అలీ, ఎన్ శ్రీనివాసరావు, జి జార్జ్, శాంతకుమార్, పెంటయ్య, విష్ణు,ఎన్.లలితలు ఎన్నికయ్యారు. కాగా మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రోరైలు పొడిగించాలని, వెంటనే నిధులను కేటాయించిపనులు ప్రారంభించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలనే అనేక సమస్యలపై తీర్మానాలు చేశారు.

పీజీటీ మ్యాథమెటిక్స్ బోధించడానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని పోతులబొగుడ ఆదర్శ పాఠశాలలో 24-25 సంవత్సరానికి పీజీటీ మ్యాథమెటిక్స్ సబ్జెక్టు బోధించడానికి ఎమ్మెస్సీ బీఈడీ అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ దీన తెలిపారు.ఆసక్తి గలవారు ఈనెల 17న ఆదర్శ పాఠశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు డెమోతో పదిన్నర గంటలకు హాజరు కావాలన్నారు.

ఏకపక్షంగా ఇందిరమ్మ కమిటీల నియమకం

నవతెలంగాణ-ఝరాసంగం



గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసే ఇందిరమ్మ కమిటీల నియామకంపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో ఎంపీడీవోకు మంగళ వారం వినతి పత్రం అందజేశారు. మూడో కంటికి తెలియకుండా గ్రామ పంచాయతీల్లో ఎలాంటి మీటింగ్లు నిర్వహించకుండా ఇందిరమ్మ కమిటీల నియామకం ఏమిటని ప్రశ్నించారు. కమిటీల నియామకంపై ఎంపీడీవో ఏకపక్ష ధోరణి సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు

నవతెలంగాణ-వట్‌పల్లి

ఉమ్మడి అల్లాదుర్గం మండలం ఐబి చౌరస్తా నుంచి న్యాల్కల్ మండలంలోని గంగ్వార్ చౌరస్తా వరకు ఆర్అండ్‌బి రోడ్డు వెడల్పు పనులను చేపట్టేందుకు అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఐబి చౌరస్తా నుంచి 10 కిలోమీటర్ల వరకు గుంతల రోడ్లకు మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దాంతో మండలంలోని పోతులబొగుడ శివారులో నుంచి వట్‌పల్లి శివారులోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు 4 కిలోమీటర్ల మేరకు మరమ్మత్తు పనులను కాంట్రాక్టర్ ప్రారంభించారు.

అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యధిక జిపిఏ సాధించిన నలుగురు విద్యార్థులు మహేశ్వరి, భాను ప్రసాద్, ప్రతిభ, భవానిలకు ఆ పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ దాతృత్వంతో సిల్వర్ మోడల్స్‌ను ఎంపీడీవో రాజశేఖర్, హెచ్ఎం రాజ్‌కుమార్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కాగా 2024-2025 విద్యా సంవత్సరానికి మిర్జాపూర్ పాఠశాలలో అత్యధిక జీపీఏ సాధించిన వారికి మొదటి బహుమతిగా 10 గ్రాముల బంగారు పతకం, రెండో బహుమతిగా 5 గ్రాముల బంగారు పతకం అందిస్తానని ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రకటించారు. దాంతో ఆయన్ను ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు దరఖాస్తుల పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

అదిలాబాద్,కరీంనగర్, నిజాంబాద్, మెదక్ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా జిన్నారం మండలంలో దరఖాస్తుల పంపిణీ కార్యక్రమాన్ని పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించినట్టు అధ్యక్షులు పవన్ రాజ్ తెలిపారు. మండల శాఖ నేతృత్వంలో వావిలాల లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మ ఋషి, మండల శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్, వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బొబ్బిలిగామలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ -సదాశివపేట

మండలంలోని బొబ్బిలిగామ గ్రామంలో సోమవారం రాత్రి బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరిపారు. ఉదయం నుంచే ప్రతి ఇంట్లో మహిళలు యువతులు బతుకమ్మను తయారు చేశారు. తీరొక పూలతో బతుకమ్మలను పేర్చారు, అనంతరం పసుపు కుంకుమలతో తయారుచేసిన గౌరమ్మను పూజించారు. బతుకమ్మలన్నింటిని ఒక దగ్గర పేర్చి ఆటాపాటతో సంబురంగా గడిపారు. ఆ తర్వాత చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్చివాడ బీరయ్య యాదవ్, తాజా మాజీ సర్పంచ్ నల్లోల్ల కుమార్, ఉప సర్పంచ్ పెద్ద గొల్ల సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మసూద్, ఉపాధ్యక్షులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కాసాలలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని కాసాల గ్రామంలో శ్రీ దుర్గమ్మ తల్లి పున:ప్రతిష్ఠ ఉత్సవంలో భాగంగా రెండోజైన మంగళవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు, భక్తుల భజనలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారి హరిప్రసాద్, నిర్వాహకుల ఆధ్వర్యంలో అనేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. నేడు శ్రీ దుర్గమ్మ తల్లి, ఊరడమ్మతల్లి అమ్మవారుల విగ్రహ ప్రతిష్టాపన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ !

- ఆపరేటర్ పై కేసు ఫైల్ చేయడంలో ఎంపీడీవో కాలయాపన
- జాప్యం వెనక మతలబేమిటీ?
- ఆదేశాలు వారే చేస్తారు.. ఆపమని వారే చెప్తారు?

నవతెలంగాణ-ఝరాసంగం

మూడు నెలల క్రితం మాచ్నూరు గ్రామంలో కొంత మందికి సంబంధించిన ఇంటి నెంబర్లను వేరే వారిపై నమోదు చేయడమే కాకుండా గ్రామంలో లేని వ్యక్తుల పేర్లపై కొత్త అసెస్మెంట్ నంబర్లను కేటాయించడంతో పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారి పై గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దాంతో డివిజనల్ పంచాయితీ అధికారులు స్థానిక ఎంపీడీవోతో కలిసి గ్రామంలో విచారణ చేపట్టారు. గ్రామంలో అక్రమాలు జరిగింది నిజమేనని డివిజనల్ పంచాయతీ అధికారి జిల్లా అధికారులకు నివేదిక అందించారు. ఫలితంగా జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా మాచ్నూర్ గ్రామానికి ఆన్‌లైన్ లావాదేవీలకు ఇన్‌ఛార్జిగా ఉన్న డాటా ఎంట్రీ ఆపరేటర్ సర్వీస్‌ను రద్దు చేసి అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని జిల్లా కార్యాలయానికి పంపించాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి 24.09.2024 తేదీన ఉత్తర్వులు సైతం జారీ అయ్యాయి. అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దాంతో ఈ విషయమై స్థానికంగా పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.


జాప్యం జవాబుదారి తనమా?

స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ విషయంపై మొదటినుండి కూడా తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తునే ఉన్నారు. మొదట అక్రమాలు జరిగిన విషయం ఆయనకు తెలిసినా.. ఆయన కింద పనిచేసిన సిబ్బందిపై తగు చర్యలు తీసుకోకపోవడం ఇందుకు నిదర్శనంగా స్థానికులు చెబుతున్నారు. ఈ రికార్డుల తారుమారు వ్యవహారం ఎంపీడీవో కనుసనల్లోనే జరిగిందని, కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడంతో ఇద్దరు అధికారులు సస్పెండ్ అయ్యారని డీఎల్పిఓ విచారణ అనంతరం విమర్శలు వినిపించాయి. ప్రస్తుతం డాటా ఎంట్రీ ఆపరేటర్ పై చర్యలు తీసుకోకపోవడం కూడా ఒక నిదర్శనమని చెప్పొచ్చు. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. 20 రోజులు గడుస్తున్న ఆయన సర్వీసులు రద్దు కానీ, క్రిమినల్ కేసు నమోదు వ్యవహారం పై చర్యలు తీసుకోకపోవడం వెనక జాప్యం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. ఈ జాప్యం వెనుక ఏదో కుట్రకోణం దాగి ఉందని అందుకే ఈ వ్యవహారాన్ని గోప్యంగా ఉంచుతూ చర్యలు తీసుకోకుండా స్థానిక ఎంపీడీవో కాలయాపన చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్రిమినల్ కేసు నుంచి ఆయనను తప్పించేందుకు ఎంపీడీవో బేరసారాలు కుదుర్చుకున్నట్లు కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై ఓ జిల్లా అధికారి హస్తం కూడాఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

దండుకోవడమే పరమావధిగా..

గ్రామస్థాయి నుండి మండల స్థాయి డివిజనల్ స్థాయి జిల్లా స్థాయి వరకు అందిన కాడికి దండుకోవడమే పరమావధిగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసెస్మెంట్‌ల నుండి డిటిసిపి లేఅవుట్ పర్మిషన్ల వరకు.. లక్ష్మీదేవి కటాక్షం లేనిదే ఫైళ్లు కదలడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయా మండలాల్లో జిల్లా అధికారి కింది స్థాయి సీనియర్ అధికారులను నియమించుకుని మూడో కంటికి తెలియనట్టుగా మధ్యవర్తిత్వం నడిపిస్తున్నట్లు అధికారులే పరోక్షంగా విమర్శిస్తున్నారు. తన మాట వింటే ఓకే.. లేదంటే ఏదో ఒక తప్పును చూపిస్తూ ఒత్తిడి చేస్తున్నట్లు పలువురు అధికారులు ఆరోపిస్తున్నారు.





జిల్లా అధికారులే ఆపమన్నారు



డాటా ఎంట్రీ ఆపరేటర్‌ను సేవలనుంచి తొలగించమని ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయమని ఆదేశాలు అందాయి. కేసు విషయంపై ఎస్‌ఐకి కలిశాము. ఈ ప్రాసెస్ వేరే లాగా ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లా అధికారులే ఈ ఫైల్‌ని ఆపమని ఫోన్ ద్వారా తెలిపారు. లిఖిత పూర్వకంగా ఆయనను సర్వీస్ నుంచి రద్దు పరుస్తున్నట్టు ఆదేశాలు రాలేదు. ఆదేశాలు రాగానే చర్యలు తీసుకుంటాం.

\- ఎంపీడీవో సుధాకర్, ఝరాసంగం

డీఎస్సీ-2024 నియామక పత్రాల అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

డీఎస్సీ 2024 నియామక ప్రక్రియలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం నియామక పత్రాలు అందించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలించారు. 2024 డీఎస్సీ ఎంపికలో 1:1 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థులకు వివిధ పాఠశాలల్లో ఉద్యోగాలు కేటాయించారు. ఈ నియామకంలో ప్రత్యేకంగా స్కూల్ అసిస్టెంట్స్ అన్ని కేటగిరీలు, లాంగ్వేజ్ పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్స్, మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అభ్యర్థులు పాల్గొన్నారు. విద్యాశాఖ అధికారులు కౌన్సిలింగ్ సమయంలో అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నియామక ప్రక్రియ పూర్తిస్థాయిలో పారదర్శకతతో, నిబంధనల ప్రకారం జరుగుతుందని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నియామకాలు జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టిందన్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియలో పాఠశాలలకు కేటాయింపు.. కొలువులు పూర్తిగా మెరిట్ ఆధారంగా, ఎంపిక విధానం ప్రకారం జరుగుతుందన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అత్యుత్తమమైన విద్య అందించేందుకు కృషి చేయాలని, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎటువంటి వివాదాలు లేకుండా నియామకాలు జరిగినందుకు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి ఈ నియామకాలు కీలకమని, విద్యార్థులకు మంచి ఉపాధ్యాయులు దొరకడం ఆనందంగా ఉందన్నారు. నియామక పత్రాలను అందుకున్న ఉపాధ్యాయులు తక్షణమే తమ బాధ్యతలను నిర్వర్తించాలని, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల విద్య అందించేందుకు తగిన విధంగా శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డీఈఓ వేంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు హాజరయ్యారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్
- పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయంలో రికార్డుల తనిఖీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు పారిశ్రామిక జాతీయ రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించే విధంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు ఎస్పీ రూపేష్ కుమార్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పటాన్‌చెరు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయంలో గౌరవవందనం స్వీకరించారు. అనంతరం రికార్డుల తనిఖీ చేశారు. కేసుల పూర్వపరాలు ఎలా ఉన్నాయి, సీసీటీవీల ఇన్‌స్టాల్ ఎంత వరకు జరిగింది, సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌తో పాటు రికార్డుల అప్ టు డేట్ తదితర రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ సంజీవ రావుతో కలిసి మాట్లాడుతూ.. జిల్లాలో సిబ్బంది ఖాళీలు ఎక్కువగా ఉన్నాయని, కొత్తగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారితో వచ్చే నెలలో ఖాళీలు భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఇదేవిధంగా జిల్లాల్లో సబ్ డివిజన్ల పరిధిలోని 20 చోట్ల ఈ వార్షిక తనిఖీలు చేపట్టనున్నట్టు చెప్పారు. ముఖ్యంగా పటాన్‌చెరు పోలీస్ సబ్‌డివిజన్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వుందని, వాటిని సత్వరమే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు తో పాటు రాబోయే రోజుల్లో ఇదే విధంగా నిర్వహించి సైబర్ క్రైమ్‌లపై దృష్టి సారిస్తామన్నారు.కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐలు ప్రవీణ్ రెడ్డి, రాజు, సుధీర్, ట్రాఫిక్ సిఐ లాలూ నాయక్,సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్సైలుపాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

- మాజీ ఎంపీ బీబీ పాటిల్
- సంజీవన్‌రావుపేట మృతుల కుటుంబాలకు చెరో రూ.50వేల సాయం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



సంజీవన్‌రావు పేట మృతుల కుటుంబాలకు ఆదుకుంటామని మాజీ ఎంపీ బీబీ పటేల్ అన్నారు. కలుషిత నీరు తాగి అస్వస్థకు గురై మృతి చెందిన కుటుంబాలను మంగళవారం ఆయన పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం ఇప్పి స్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మృతులు మహేష్, సాయవ్వ కుటుంబాలకు చెరో రూ.50,000 సాయాన్ని అంద జేశారు. గ్రామంలోని మంచినీళ్ల బావి, హాస్పిటల్, వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్‌రెడ్డి, బీజేపీ నాయ కులు అరుణ్ రాజ్, పత్తిరి రామ కృష్ణ, ఎంబరి విట్టల్, చాకలి దస్తయ్య, కొట్టముల విట్టల్, సిహెచ్ బూమ్‌రాజ్, బాలముల కనికందర్, బద్దారం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్ షిప్స్ వెంటపూ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాల యంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఆరేండ్ల నుంచి రూ.8 వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలన్నారు. ఫీజులను విడుదల చేయకపోవడంతో ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళెవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పేద విద్యార్థులు అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారన్నారు. ఒక్క పక్కన విద్యార్థుల ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తు న్నామని, జీతాలు చెల్లించలేమని మంగళవారం నుంచి కళాశాలల బంద్‌కు కూడా పిలుపునిచ్చినట్టు చెప్పారు. ప్రభుత్వం యాజమా న్యాలతో చర్చించి పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ.రాజేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు, వాణి, ఎస్ఎఫ్ఐ నాయకులు, హరీష్,శ్రీను, అక్షయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణా కార్యక్రమం



నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలో గ్రామ మంచినీటి సహాయకులకు మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ షేక్ పాషా మాట్లాడుతూ.. ఈ అవగాహనా సదస్సు నాలుగు రోజులు జరుగుతుదన్నారు. మొదటి రోజు సింగల్ మరియు త్రీ ఫేస్ మోటార్‌లని ఎలా రిపేర్ చేయాలో నేర్పిస్తారన్నారు. రెండోరోజు హ్యాండ్ పంప్‌ని ఎలా రిపేర్ చేయాలి, మూడో రోజు పైప్ జాయింట్లు కొట్టడం, నల్ల కనెక్షన్ ఇవ్వడం, చివరి రోజు నీటి నాణ్యత తెలుసుకోవడానికి చేసే పరీక్షల గురించి నేర్పిస్తారన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న వారికి చివరి రోజున సర్టిఫికెట్ అందజేస్తారన్నారు. కాబట్టి అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలలో ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించేటట్టు ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవి కుమార్, డీఈఈ సుచరిత, వర్క్ ఇన్‌స్పెక్టర్స్ రమేష్, ల్యాబ్ అసిస్టెంట్ చిరంజీవి, పండరి, వాటర్ మ్యాన్లు, మండలంలోని వాటర్ మ్యాన్లు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కార్యదర్శిగా రాంచందర్

నవతెలంగాణ-జహీరాబాద్



సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కార్యదర్శిగా బి.రాంచందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జహీరాబాద్ పట్టణంలోని భీమ్ భావాన్ ఫంగషన్ హాల్‌లో సోమవారం జరిగిన మహా సభలో.. మూడేండ్ల కాలానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడు తూ.. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని 6 మండలాలతో పాటు జహీరాబాద్ పట్టణంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామన్నారు. ఇప్పటవరకు జహీరాబాద్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిందన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సీపీఐ(ఎం)ను ఆదరిం చాలన్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులుగా మహి పాల్, నర్సయ్య చంద్రన్న, సంగన్న, విరయ్య గౌడ్, కౌడి. నర్సిములు, దశరత్, జాన్సీ, లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న డివిజన్ కమిటీ సభ్యులందరికీ నూతనంగా ఎన్నికైన సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు





నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలో ఆక్సిజన్ పార్కు వద్ద మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మం గళ వారం ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ రుబిన నజీబ్.. కలాం చిత్రపటానికి పులమాలవేసి నివాళ్ళర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఓ పేపర్ బాయ్ నుంచి రాష్ట్రపతిగా ఎదగిన కలాం జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ పరశురాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ తనయులు అభిషేక్ శెట్కార్, పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్, బీఆర్ఎస్‌వీ అధ్యక్షులు తుర్కపల్లి అంజగౌడ్, కౌన్సిలర్ విఠల్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మాల్గొండ పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల పరిధిలోని బొంతపల్లి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువత, వివిధ పార్టీల నాయ కులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సంద ర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. రక్తదానం చేయ డంతో ఎందరివో ప్రాణాలను కాపాడవచ్చున్నారు. వివేకా నంద సేవా సమితి వ్యవస్థాపకులు యోగా గురువు ఎస్. బిక్షపతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. సుమారు 40 మంది రక్తదానం ఇచ్చారని.. వారికి సర్టిఫికెట్స్ మెమొం టోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బిక్షపతి, ఈశ్వర్, కృష్ణ, దర్గా శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సదాశివపేట : సదాశివపేట పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు, అదేవిధంగా డాక్టర్ బీవీ రాజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక పరిశ్రమలు ఎవరెస్ట్ ఆర్గానిక్స్ లిమిటెడ్, ఎంఆర్ఎఫ్ ఇండస్ట్రీస్, బీవీ రాజు ఇన్స్టిట్యూట్స్ వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెమికల్ ఎనలిస్ట్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ.. రసాయనాలు వాటి ఉపయోగం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు చెప్పారు. అదేవిధంగా ప్రిన్సిపల్ డాక్టర్ రక్తం ప్రసాద్ మాట్లాడుతూ.. ఏపీజే అబ్దుల్ కలాం, డాక్టర్ బివి రాజులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శకుంతల, లెక్చరర్స్ సిద్ధులు, సర్వయ్య , విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తుల్జాపూర్‌కు పాదయాత్రగా భక్తులు..



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మల్గి గ్రామానికి చెందిన కొందరు భక్తులు తుల్జాపూర్‌కు పాదయాత్రగా మంగళవారం బయల్దేరి వెళ్లారు. భవాని మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ యాత్ర చేపడుతున్నట్టు వారు తెలిపారు. వెళ్లిన వారిలో మల్గి మాజీ సర్పంచ్ మారుతి యాదవ్, శ్రీపతి, సిద్ధారెడ్డి, యువభక్తులు ఉన్నారు ..

హనుమాన్ ఆలయంలో సప్త కార్యక్రమాలు

నవతెలంగాణ-రాయికోడ్



మండల కేంద్రమైన రాయి కోడ్‌లో హనుమాన్ ఆలయ నిర్మాణం పూర్తయిన సందర్భంగా ఆలయంలో సప్త కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ... మంగళవారం నుంచి 21వ తేదీ వరకు ఆలయంలో భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు మాధవానంద సరస్వతి స్వామి, సద్గురు సోమలింగ శివాచార్య స్వామి, వైరాగ శిఖామణి అవధూత గిరి మహారాజ్, సద్గురు చిన్మయ జ్ఞాని చిన్న మల్లికార్జున స్వామి , తదితరులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, కాంగ్రెస్ నాయకులు సతీష్ కులకర్ణి, గ్రామ పెద్దలు శంకర్ గుప్తా, విట్టల్ రావు కులకర్ణి ,చంద్రయ్య స్వామి, గుండప్ప తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM CHIEF JDGE CITI CIVIL COURT AT:HYDERABAD.
O.P.NO.878 OF 2024
BETWEEN:
Nadimidoddi Anjamma. ....Petitioner
AND
To.
Dobbali Anjaiah and Others. ...Respondents.
1.Shiva Kalyan,S/o.Late Nadimidoddi Kistappa,Occ:Rider of Splender bike No.TS-15-ET-2952 R/o.H.No.2-31/1,Khan Jamalapur Village,Mogudampalle Sangareddy Dist. R1
Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case **on 24-10-2024.at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF COURT)
M/s.M.Srinivas,
Advocate
Flat No. 403,RK Residency,
Medipally, Hyderabad.

ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-నార్సింగి

ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఫార్మ్ 19లో దరఖాస్తు చేసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. కరీంనగర్ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేషన్ శాసన మండలి ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయ సంఘాలైన తపస్, పీఆర్టీయు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, శేరిపల్లి పాఠశాల ఉపాధ్యాయులతో నమోదు చేయించారు. ఎన్నికలలో సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని, ఉపాధ్యాయ సంఘాల ద్వారా బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్సింగి తపస్ అధ్యక్షుడు తీగుళ్ళ స్వామి, మండల పీఆర్టీయు అధ్యక్షుడు గడ్డం అశోక్, ప్రధాన కార్యదర్శి రాజు, లింగం, రాష్ట్ర కార్యదర్శి లింగ ప్రసాద్, రాష్ట్ర ముఖ్య బాధ్యులు వేంకటేశ్వర శర్మ, రామకృష్ణ, వెంకటేశం, కిషన్, దీపా, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

నస్కల్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ



నవ తెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీని వేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి లక్ష్మా గౌడ్, లింగా గౌడ ఆధ్వర్యంలో ఎంపిక చేసి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందించారు. ఈ కమిటీలో అన్ని కులాలకు అవకాశం కల్పిస్తూ కమిటీని తీర్మానం చేశారు. కమిటీలో ఎంపికైన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమపై నమ్మకం ఉంచి ఇందిరమ్మ కమిటీలో అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏ కార్యక్రమాలు చేపట్టిన కర్తవ్యం నెరవేరుస్తామన్నారు. కమిటీ సభ్యులు కొమ్మాట పుష్పలత, మంగలి జ్యోతి, మెట్టు వెంకట్, మన్నె జలంధర్, మహమ్మద్ షానమద్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కుమ్మట దేవరాజు సాకలి రవి, దేవరాజు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత రోడ్లను పట్టించుకోని పాలకులు

- బిల్లులు చెల్లించక మధ్యలో ఆగిపోయిన రోడ్డు పనులు
- గుంతలు పడినా మరమ్మతులకు నోచుకోని వైనం
- అవస్థలు పడుతున్న 4 గ్రామాల ప్రజలు



నవతెలంగాణ-నిజాంపేట

నూతనంగా బీటీ రోడ్లను వేస్తున్న పాలకులు పనులు కాకుండా మధ్యలో వదిలివేసిన పాత రోడ్లను మాత్రం పట్టించుకోవడం లేదు. సగం వరకు వేసిన రోడ్లను అలాగే వదిలివేయడం, వేసిన కొంత మేరకు పాత రోడ్లు గుంతలు పడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో మండలంలోని నాలుగు గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రోడ్లకు నిధులు విడుదల చేయడంతో కొత్త రోడ్లకు మోక్షం వచ్చిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసినా గుంతలు పడిన పాత రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మండల పరిధిలోని చల్మెడ కమాన్ నుంచి నందగోకుల్, రాంపూర్, నస్కల్, నిజాంపేట వరకు బీటీ రోడ్డు వేయాలని దాదాపు రూ.60 కోట్లను మంజూరు చేసింది. పనులు కూడా మొదలుపెట్టి దాదాపు 18 నెలలు అవుతున్నది. మట్టి పోసి, కంకర వేసి, చదును చేశారు. యడం జరిగింది, కాని బీటీ రోడ్డు వేయలేకపోయారు. కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేశారు. ఈ విషయమై కాంట్రాక్టర్‌ను వివరణ కోరగా చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో నిలిపివేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో బిల్లులను మధ్యలోనే నిలిపివేశారని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు ఎప్పుడు చెల్లిస్తే అప్పుడు రోడ్డు పనులు మొదలు పెడతానని సదరు కాంట్రాక్టర్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వంలో చేసిన పనులకు ఈ ప్రభుత్వము బిల్లులు చెల్లించడంలో ఆసక్తి చూపడం లేదని కాంట్రాక్టర్ పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం పడిపోవడం నూతన ప్రభుత్వం ఏర్పడడంతో నష్టపోయేది మాత్రం నాలుగు గ్రామాల ప్రజలేనని ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే మండల కేంద్రం నుంచి నాలుగు గ్రామాలకు వెళ్లే రోడ్ల పనులను మొదలు పెట్టేలా తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వెంటనే బీటీ రోడ్డు వేయాలి



పతిరోజు ఏదో ఒక పని మీద మండల కేంద్రానికి వెళ్లాలంటే అనేక ప్రమాదాలకు గురవుతున్నామని, ఇప్పటికే ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దాదాపు రెండున్నర సంవత్సరాలుగా పూర్తి కాని రోడ్డులో ప్రయాణం చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నాం. రాత్రిపూట ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని వాహనాలను నడిపే పరిస్థితి ఏర్పడింది. పాత ప్రభుత్వంలో చేసిన పనులకు కూడా బిల్లులు చెల్లించినట్లయితే కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం వెంటనే బీటీ రోడ్డు వేసేలా తగు చర్యలు తీసుకోవాలి.

బొర్ర కరుణాకర్, నస్కల్ గ్రామవాసి

హరీష్ రావుకు దసరా శుభాకాంక్షలు



నవతెలంగాణ-నర్సాపూర్

దసరా పండగను పురస్కరించుకొని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి మంగళవారం హైదరాబాదులోని మాజీమంత్రి హరీష్ రావు నివాసానికి వెళ్లి హరీష్ రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, నాయకులు పంబల బిక్షపతి, రామచందర్, అంజనేయులు తదితరులు ఉన్నారు.

జెడ్పీటీసీ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో..



దసరా పండగను పురస్కరించుకొని మంగళవారం శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా హైదరాబాదులోని హరీష్ రావు నివాసానికి వెళ్లి హరీష్ రావుకు పుష్పగుచ్చాలు అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శివంపేట మండలం పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కుల బహిష్కరణ సరికాదు

- గ్రామాలలో అవగాహన సదస్సులు పెట్టాలి



నవ తెలంగాణ-నర్సాపూర్

గ్రామాలలో రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నాయని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. మంగళవారం ఆయన నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు నర్సాపూర్ మండల పరిధిలోని తుర్కాల్పూర్ గ్రామంలో ఒక వర్గంలో ఒక కుటుంబంలో ఉన్న సమస్య మూలంగా రెండు కుటుంబాలను కుల బహిష్కరణ చేయడం సరికాదన్నారు. గ్రామాలలో అధికారులు అవగాహన సదస్సులు పెట్టకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అవగాహన సదస్సులు పెట్టాలని ఆయన కోరారు.

డిఈగా గరుత్మంత రాజు



నవతెలంగాణ-మనోహరాబాద్

తూప్రాన్ డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ డిఈ, ఏడిఈ, ఏఈలు ఏకకాలంలో బదిలీలయ్యాయి. తూప్రాన్ డీఈ గా గరుత్మంత రాజు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిఈగా విధులు నిర్వహించిన రాజేందర్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. అలాగే తూప్రాన్ ఏడిఈగా విధులు నిర్వహించిన రాజమల్లేశం రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఇక్కడ ఏఈగా విధులు నిర్వహించిన వరహాల బాబును తూప్రాన్ ఎంఎస్‌బికి బదిలీ చేశారు. కాగా వారి స్థానాల్లో ఏడిఈగా టి శ్రీనివాస్, ఏఈ వెంకటేశంగా వెల్దుర్తి నుండి తూప్రాన్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలను స్వీకరించారు. దాంతో విద్యుత్ శాఖ సిబ్బంది డిఈ, ఏడిఈ, ఏఈ లను శాలువాలతో సన్మానించారు.

సిబ్బందికి బట్టల పంపిణీ



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో సిబ్బందికి విష్ణు విద్యాసంస్థల సెక్రెటరీ ఆదిత్య బట్టలను పంపిణీ చేశారు. విష్ణు విద్యా సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ బివి రాజు 104 జయంతిని పురస్కరించుకొని మంగళవారం కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి నూతన బట్టలను పంపిణీ చేశారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో, డంగ్గోరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు

ప్రాథమిక పాఠశాలలో టీవీ చోరి

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దొంగలు పడి టీవీని ఎత్తుకెళ్లారు. అక్టోబర్ 2 నుంచి పాఠశాలలకు సెలవులు రావడంతో దొంగలు ఇదే అదునుగా ప్రాథమిక పాఠశాలలోని టీవీని ఎత్తుకెళ్లినట్లు ప్రధానోపాధ్యాయురాలు అరుణ తెలిపారు. ఈ మేరకు నిజాంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మండలంలో తరచుగా దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు మండల కేంద్రంలో కాకుండా గ్రామాలలో కూడా పెట్రోలింగ్ చేస్తూనే ఉన్నామని పోలీసులు పేర్కొంటున్నారు.

ధరణి సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-మెదక్

ధరణిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్ల తో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి దరఖాస్తుల సమస్యలను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మెదక్ జిల్లాలో మూడు వేల వరకు ధరలు దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. జూన్ 30వ తేదీ వరకు పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు కలెక్టర్ కార్యాలయం అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నా రు. జనున్ పట్టాదారు విషయంలో తీసుకున్న చర్యలపై ఆయన వివరాలను అడిగి తెలు సుకున్నారు. డేటా కరెక్షన్ విషయంలో క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని ఆదేశించారు. ఈనాం భూముల విషయంలో సైతం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర ఫిషర్మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌కు మండల ఫిషెరమెన్ కమిటీ చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ఉదయం మెట్టు సాయి కుమార్ జాతీయ రహదారి 44 గుండా నిజామాబాద్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న సందర్భంగా మండల కేంద్రంలో విరామం తీసుకుని కాంగ్రెస్ నాయకులను కలిసి మాట్లాడారు. మండల ఫిషర్మన్ అధ్యక్షుడు సుధాకర్, నాయకులు మండల పరిసర చెరువుల, మత్స్యకారుల సమస్యల పరిష్కారం, చేప పిల్లల పంపకం గురించి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మెట్టు సాయి కుమార్ మత్స్యకారుల అభివృద్ధికి పాటు పడతానని వీలైనంత త్వరగా చేప పిల్లల పంపకం చేస్తానని, ఏవైనా సమస్యలున్నా తప్పకుండా పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మండల పార్టీ నాయకులు అంచనూరి రాజేష్, దొంతి స్వామి, మైనారిటీ నాయకులు ఎండి బాఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుదలచేయాలని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి, ఉపాధ్యక్షులు దినకర్, పాపయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరల్లతో మాట్లాడుతూ రింబర్స్మెంట్స్, స్కాలర్షిప్స్ విడుదల చేయక పోవడం వలన విద్యార్థులకు ప్రైవేటు కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా కళాశాలలతో ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఆయా యూనివర్సిటీ పరిధిలో నిరవధికంగా డిగ్రీ కళాశాలలు బంద్ చేస్తున్నాం న్నారు. ప్రభుత్వం ఇప్పటికి స్పందించకుండా మౌనంగా ఉండడం సరికాదన్నారు. సెలవుల కారణంగా విద్యార్థులు ఇప్పటికే విద్యా సంవత్సరంలో వెనుకబడ్డారని, మళ్లీ డిగ్రీ కళాశాలలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసే వరకు నిరవధికంగా బంద్ చేస్తే విద్యార్థులకు తరగతుల నిర్వహణ, సెమిస్టర్ పరీక్షల నిర్వహణ ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కునే పరిస్థితి ఉందని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దత్తు, సాయికుమార్, దుర్గేష్ కుమార్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

లండన్‌లో మొదటిసారి దసరా అలయ్ బలయ్



నవతెలంగాణ-సిద్దిపేట

లండన్‌లో మొదటిసారిగా దసరా అలయ్ బలయ్ వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు సీక్క చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ తర్వాత ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా పరాయి గడ్డపై అలయ్ బలయ్ సాంస్కృతికి నాంది పలికినట్లు తెలిపారు. ప్రతి దేశంలో తెలుగు వారందరూ ఏదో ఒక సంస్థ ద్వారా, సంఘాల ద్వారా విడిపోయి ఉన్నారని, అందరిని కులాలకు, మతాలకు అతీతంగా ఒక వేదికపై తీసుకువచ్చి, తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరు అన్నదమ్ములుగా కలిసి ఉండాలని ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మాజీ ఎంపీ వీరేంద్ర శర్మకి మొదటిగా అలయ్ బలయ్ కండువా కప్పి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకొని అందరూ అలయ్ బలయ్ తెలిజేసుకునట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి యూకే నలుముల నుంచి వివిధ రాజకీయ పార్టీలకు, సంస్థలకు చెందిన ప్రముఖులు, డాక్టర్స్, ఇంజనీర్స్, వివిధ వ్యాపారులు హాజరైనట్లు తెలిపారు.

పౌతి దరఖాస్తును తిరస్కరించాలని ఆర్డీవోకు వినతి



నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లి గ్రామానికి చెందిన మంగలి మానెమ్మ గతంలో పౌతి చేసిన భూ దరఖాస్తును తిరస్కరించాలని మన్నె ఇందిరమ్మ, మన్నె వెంకటమ్మ కుటుంబ సభ్యులు ఆర్డీఓ ఎం.జయచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ రావెల్లి గ్రామ శివారులో గల సర్వే నంబరు 258లో గల 30 సంవత్సరాల నుండి కాస్తు, కబ్జాలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్నామన్నారు. తమ పూర్వీకులు కూడా కాస్తు, కబ్జాలో ఉండి పంటలను పండించారన్నారు. ప్రస్తుతం మంగలి మనెమ్మ, ఆమె కుమారులు ఈ భూమి తమది తమతో గొడవకు దిగుతున్నారన్నారని వాపోయారు. వారికి కొంతమంది సహకరిస్తూ, తమను భయపెడుతున్నాడని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.అధికారులు తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తి చేయాలి



నవతెలంగాణ-మెదక్

సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూముల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తు లను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో హౌసులపల్లి వార్డ్ నెంబర్ రెండు, సంబంధిత అధికారులతో కలిసి సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని 3782 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలోని మున్సిపల్ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టాలన్నారు. క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను శాఖల సమన్వయంతో క్రమబద్ధీకరణ చేయాలన్నారు.

జప్తి శివునూరు ఇందిరమ్మ కమిటీ నియామకం



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి గ్రామమైన జప్తి శివునూరులో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌తో పాటు ప్రభుత్వ సూచనల మేరకు వివిధ సామాజిక వర్గాల వారిని చేర్చుతూ మొత్తం ఏడుగురి తో కమిటీని ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ కమిటీ చైర్మన్‌గా నార్సింగి ఎంపిడిఓ ఆనంద్, స్పెషల్ ఆఫీసర్‌గా గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజును నియమించగా, సభ్యులుగా డీ.రమేష్ (ఎస్సి), నాగరాజు (బీసీ), ఎం భాధ్య (ఎస్టీ) డ్వాక్రా గ్రూపు మహిళలు సంధ్యా రాణీ, షేక్ హసీనాలను నియమిస్తూ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషాతో పాటు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాందాస్, మాజీ ఉప సర్పంచ్ రుక్మొద్దీన్, ఏంఎస్ఎస్ఓ నాయకుడు చందూ యాదవ్, ఎస్సి యూత్ సిద్ది రాములు, ప్రధాన గణేష్, చింతల పాపయ్య, భిక్షపతి, బాల ఎల్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి

- 17న సీఎం కార్యాలయం ముందు ధర్నా
- మెదక్ జిల్లా టీవీఏసి జాక్ చైర్మన్ బి ఎన్ స్వామి



నవతెలంగాణ-మనోహరాబాద్

విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులందరినీ కన్వర్షన్ చేయాలని మెదక్ జిల్లా టీవీ ఏసి జాక్ చైర్మన్ బి ఎన్ స్వామి డిమాండ్ చేశారు. రాష్ట్ర టీవీఏసి జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు వరంగల్‌లోని టీజీ ఎన్ పి డి సి ఎల్ సి ఎం డి కార్యాలయం ముందు ఈ నెల 17న జరిగే మహా ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని కోరినప్పటికీ మేనేజ్మెంట్ గవర్నమెంట్ మొండిగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ధర్నాలు చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కారణంగా వేచి చూసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కూడా తమను మోసగించిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇప్పటికైనా మేనేజ్మెంట్ గవర్నమెంట్ స్పందించి ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని స్వామి హెచ్చరించారు.

ఘనంగా ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారిని గంగమ్మ ఒడికి భక్తులు చేర్చారు. మండల వ్యాప్తంగా నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాతను అంగరంగ వైభవంగా గంగలో నిమజ్జనం చేశారు. దుర్గామాతను ఏర్పాటు చేసిన నవరాత్రులు ఒక్కో అవతారంలో అమ్మవారు ప్రతిరోజు భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రులు పూజలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక ఒరవడి నెలకొంది. ప్రతి ఏట గ్రామాల్లో ఐక్యమత్యం పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారిని డప్పు చప్పుల్లు, డీజే సౌండ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ధర్మారం గ్రామంలో అందంగా అలంకరించిన రతంలో అమ్మవారిని ఊరేగించారు. తమ ఇంటి ముందుకే వచ్చిన అమ్మవారికి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు దుర్గామాత మండపం వద్ద లడ్డు వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి రూ.22,501 లకి లడ్డును వేలంలో దక్కించుకున్నారు. గ్రామస్తుల అందరి సహకారంతోపాటు నవరాత్రులు విశిష్ట పూజలతో అమ్మవారిని గంగమ్మ వద్దకు చేర్చడం జరిగిందన్నారు. అమ్మవారి ఊరేగింపులో భాగంగా భక్తులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్న పెద్ద అంటూ తేడా లేకుండా నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.

తిమ్మాపూర్ పీహెచ్‌సిలో టీబీ ఛాంపియన్స్ కి శిక్షణ

టీబీ అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ స్టేట్ ఐఈసీ ఆఫీసర్ జితేందర్, జిల్లా క్షయ నిర్మూలనాధికారి డా.. అరుణ్ కుమార్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

టీబీ వ్యాధిపై గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు టీబీ వారియర్స్ ఏర్పాటు చేసి వ్యాధి నిర్మూలన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని టీబీ అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ స్టేట్ ఐఈసీ ఆఫీసర్ జితేందర్, జిల్లా క్షయ నిర్మూలనాధికారి డా. అరుణ్ కుమార్ అన్నారు. టీబీ నివారణ మరియు సంరక్షణకై సమీకృత చర్యల్లో భాగంగా మండల పరిధిలోని తిమ్మాపూర్ పీహెచ్‌సీలో మంగళవారం 40 మంది టీబీ ఛాంపియన్స్‌కి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబిపై వచ్చే అపోహలను ప్రజలు నమ్మొద్దని, టీబీ రహిత జిల్లాగా సిద్దిపేటను తీర్చిదిద్దేందుకు పని చేస్తున్నామన్నారు. టీబీ ఛాంపియన్స్ ద్వారా గ్రామాల్లో టీబీ లక్షణాలు ఉన్న వారిని తొందర గుర్తించి చికిత్స అందించి, హాస్పిటల్లో ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. టీబీని ఒడిద్దాం దేశాన్ని గెలిపిద్దామని పిలుపునిచ్చారు. అధిక వ్యాధి లక్షణాలున్నవారిని టీబీ ఛాంపియన్స్ గుర్తించి ఆశ వర్కర్లకు గానీ, తిమ్మాపూర్ పీహెచ్సి వైద్యాధికారులకు సమాచారమివ్వాలన్నారు. టీబీ రహిత సమాజాన్ని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారుల హిమబిందు, సయ్యద్ ముద్రస్, టీబీ అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ప్రాజెక్టు మేనేజర్ ప్రశాంత్,పురుషోత్తం, రఘుపతి, శ్రీనివాస్, రాజు, సంజీవ్ కుమార్,పీహెచ్సీ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ యశోద, సూపర్వైజర్ శ్యామల, ఆశలు, టీబీ చాంపియన్స్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.



లద్నూర్ రిజర్వాయర్‌తో రైతాంగానికి సాగునీరు అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్



నవతెలంగాణ-మద్దూరు

లద్నూర్ రిజర్వాయర్‌ను వెంటనే పూర్తి చేసి, దానితో రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం లద్నూర్ గ్రామంలో మంగళవారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ రాగుల రవి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా శశిధర్ హాజరై మాట్లాడుతూ లద్నూర్ రిజర్వాయర్ ప్రారంభించి 14 ఏండ్లు గడిచినప్పటికీ నేటికీ ఆ రిజర్వాయర్ 30శాతం అసంపూర్తిగా ఉందని గత పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనులను పట్టించుకోలేదని, నామమాత్రంగా నీళ్ల వదిలి చేతులు దులుపేసుకున్నారని, దీనిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రిజర్వాయర్‌ను వెంటనే పూర్తిచేసి మద్దూరు దూల్మిట్ట మండలాలకు నీరందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మహాసభలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, మండల గ్రామ నాయకులు కొండూరు ఎల్ల స్వామి, కొమ్ము భాస్కర్, కాసర్ల కనకయ్య, ఉడత సిద్ధమలు, కొలుపుల శీను, రవి, రాజయ్య, మల్లయ్య హనుమంతు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
బుధవారం | 16 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ప్రారంభం కాని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంతో పాటు, నియోజక వర్గంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు. సిద్దిపేట మార్కెట్ యార్డుకు రైతులు వరి ధాన్యంతో పాటు, మొక్కజొన్న ధాన్యాన్ని తీసుకువస్తున్నారు. ప్రస్తుతం మొక్కజొన్న ధరలు ప్రభుత్వ మద్దతు ధర రూ. 2225 ఉండగా, ప్రయివేట్ వ్యాపారులు అంతకంటే ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో రైతులు తమ మొక్కజొన్న ధాన్యాన్ని ప్రయివేటు వ్యాపారులకు అమ్ముతున్నారు. సిద్దిపేట మార్కెట్ యార్డ్‌లో 20 ప్యాడి క్లీనర్లు, 10 తేమశాతం చూసే యంత్రాలు, 23 తూనికల యంత్రాలు, 400 వరకు తాడిపత్రిలు అందుబాటులో ఉన్నాయి. మరో రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అధికారులు ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. హుస్నాబాద్ డివిజన్ పరిధిలో వరి పంట ముందే చేతికి వస్తున్నందున అక్కడ మాత్రం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్లు సమాచారం.

సిద్దిపేట శివారులో పేరుకుపోతున్న చెత్త



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో ఇంట ఇంటి చెత్త సేకరణ ప్రతిరోజు జరుగుతున్నప్పటికీ, సిద్దిపేట శివారు ప్రాంతాల్లో మాత్రం చెత్త కుప్పలు అగుపిస్తున్నాయి. సిద్దిపేట చుట్టూ నల్లవైపులా ప్రాంతాల్లో చెత్త కుప్పలు ఇప్పటికి దర్శనమిస్తున్నాయి. గతంలో మున్సిపల్ అధికారులు చెత్తను ఎవరైనా బయట వస్తే సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తుపట్టి, వారికి జరిమానా విధించేవారు. కానీ ఈ మధ్య అలాంటి జరిమాణాలు విధించకపోవడంతో కొన్ని రకాల వ్యాపారస్తులు చెత్తను గ్రామ శివారులో పారవేస్తున్నారు. దీంతో గ్రామ శివారులో దుర్గంధంతోపాటు, దోమలు, ఈగల వ్యాప్తి ఎక్కువగా ఉన్నది. మున్సిపల్ అధికారులు శివారు ప్రాంతంలో చెత్తను వేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు

ఎన్‌పీడీసీఎల్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

- యూఈఎంయూ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్



నవతెలంగాణ-మర్కుక్

వరంగల్‌లోని ఎన్‌పీడీసీఎల్ వద్ద విద్యుత్ జేఏసీ అధ్వర్యంలో అక్టోబర్ 17న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్ పిలుపు నిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రవల్లి సబ్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. చదువును బట్టి ఐటీఐ వాళ్లకు జేఎల్ఎం, డిప్లమా వాళ్లకు సబ్ ఇంజనీర్, పదవ తరగతి, ఇంటర్మీడియట్ వాళ్లకు సబార్డినెట్ పోస్టులును ఇవ్వాలని కోరుతూ ఎన్పీడీసీఎల్ ముందు జరిగే ధర్నాని అధిక సంఖ్యలో ఆర్టిజన్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. విద్యుత్ శాఖలో పనిచేసే కార్మికుల అందరూ సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు..

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సీఎం రేవంత్ కృషి



నవతెలంగాణ-మర్కుక్

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళిత బంధు పెట్టి కార్యకర్తలకు ఇచ్చుకున్నారని ఆరోపించారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ద్వారా దళితులకు న్యాయం జరుగుతుందని అశాభావం వ్యక్తం చేశారు. ఇల్లు లేని పేదలను గుర్తించి ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని సీఎం ప్రకటించినట్లు గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు ఏడాది కాలంలో అమలు చేయడంతో ప్రభుత్వం ప్రజాభిమానం పొందుతుందన్నారు. ఇది చూసిన ప్రతిపక్షాల నాయకులు ఓర్వలేక పోతున్నారన్నారు. డీసీసీ జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గజ్వేల్ అభివృద్ధి పై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నరని తెలిపారు.

జాతీయ యోగా పోటీలకు ఆకునూరు విద్యార్థినీలు



నవతెలంగాణ-చేర్యాల

సంగారెడ్డిలో గత నెల 3 నుంచి 5 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో చేర్యాల మండలం ఆకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ఎం.సాత్విక 8వ తరగతి, పి.అవంతిక 7వ తరగతి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినీలకు అదే గ్రామానికి చెందిన సందెబోయిన వెంకటేష్ రూ.8 వేల విలువగల యోగ దుస్తులను అందజేశారు. అనంతరం విద్యార్థినీలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సైదా, ప్రధానోపాధ్యాయులు ఎం.అయిలయ్య, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎం. కవిత శాలువాతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. నవంబర్ 8 నుంచి 12 వరకు అస్సాం రాష్ట్రంలోని గోహతిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పాఠశాలకు మైక్ సెట్ అందజేసిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1988-89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సుమారు రూ.25 వేల విలువగల మైక్ సెట్ ను మంగళవారం పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లికట్టె అయిలయ్య, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు చిర్ర యాదగిరి, బి.లక్ష్మణ్, పి.శ్రీనివాస్, గొట్టం తిరుపతిరెడ్డి, ఎస్‌డి. మూబీన్, డి. చంద్రశేఖర్ రెడ్డి, సిహెచ్ వెంకయ్య, మోకు కనకారెడ్డి, జంబుల సాయి రెడ్డి, ఈ.నర్సయ్య, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-మర్కుక్

సంక్షేమ పథకాల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఆరోపించారు. మంగళవారం ఆయన పాములపర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్న ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి అనుకూలంగా బస్సులు కేటాయించక పోవడంతో రద్దీ ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు. మరిన్ని కొత్త బస్సులను కేటాయించాలని, బస్టాండ్లు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. వృద్ధులకు వికలాంగులకు పింఛన్ రూ.4 వేలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేశాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. రైతులకు ఇచ్చినమాట ప్రకారం రూ. 2లక్షల రుణమాఫీ వేంటనే చేసి మాట నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

- కుకునూరు పల్లి ఎంఈఓ సత్తయ్య





నవతెలంగాణ-కొండపాక

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కుకునూరుపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.సత్తయ్య తెలిపారు. కుకునూరు పల్లి మండలం లకుడారం ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పలు సబ్జెక్టుల అంశాలను పరిశీలించారు. విద్యార్థి దశలో పదో తరగతి ప్రధానమైందని కష్టపడి చదవాని సూచించారు. 100శాతం ఫలితాలతో పాటు 10 జీపీఏ సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదివే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ నెల 19న జరిగే తల్లిదండ్రుల సమావేశంలో అందరూ పాల్గొనే విధంగా చూడాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాల్సిందే

- మున్సిపల్ వాహనాల డ్రైవర్లతో సమావేశం
- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రతి ఇంటి నుంచి చిత్త సేకరణ జరగాల్సిందేనని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి సూచించారు. మంగళవారం ఉదయం ఇంటింటి చెత్త సేకరణ చేసే మున్సిపల్ వాహనాల డ్రైవర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణలో ప్రముఖ పాత్ర వహించేది చెత్త వాహనాల డ్రైవర్‌లు, సిబ్బందేనని, తప్పనిసరిగా ఉదయం మున్సిపల్ కార్యకయంలో సిబ్బంది హాజరు తీసుకున్న అనంతరం వెంటనే వార్డుల్లో చెత్త సేకరణకు వెళ్ళాలని ఆదేశించారు. మనం సరైన సమయానికి వార్డుల్లోకి వెళ్తేనే పట్టణ నివాసితులు చెత్తను వేరు చేసి వాహనానికి ఇస్తారన్నారు. అన్ని వాహనాల ఫిట్నెస్ చెక్ చేపించాలని ఆదేశించారు. ఏవైనా వాహనాల ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే మరమ్మత్తులు చేపించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ చేస్తున్న సమయంలో ప్రతిరోజు ప్రతి వార్డులో 10 గృహాల నుంచి చెత్త సేకరణ చేసినట్లుగా వారి వద్ద నుంచి సంతకాలు సైతం పుస్తకంలో సేకరించాలని ఆదేశించారు. చెత్త సేకరణ అయిన అనంతరం మధ్యాహ్నం సమయంలో పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్నటువంటి చెత్తను తొలగించాలని ఆదేశించారు. ప్రతి వార్డులో చెత్త తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేయు విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతిరోజు చెత్త ఇచ్చేలా చూడాలని, ప్రతి ఆర్‌పీ వార్డులో ఉదయం సమయంలో తిరగాలని ఆదేశించారు. అందరం శ్రమించి సిద్దిపేటను స్వచ్ఛ సిద్దిపేటగా తీర్చిదిద్దుదామన్నారు. డి ఆర్ సీసీలోని కాంపాక్టర్‌ని వెంటనే మరమ్మత్తు చేపించలని డీఈని ఆదేశించారు. వాహనాలు ఏ సమయానికి ఏ ప్రాంతంలో ఉన్నాయి, రోజులో ఎన్ని కిలో మీటర్లు తిరిగింది అనే ప్రతి సమాచారం జీపీఎస్ ట్రాకింగ్ విధానం ద్వారా పరిశీలించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అధికారులు ప్రేరణ, మాధవి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా కాంప్లెక్స్ వాస్కులర్ సర్జరీ

- యశోద హాస్పిటల్స్ ప్రముఖ వాస్కులర్ సర్జన్ డా.ప్రభాకర్




నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా చేర్యాలకు చెందిన బాల్ నర్సయ్యకు కాలులో రక్తప్రసరణ జరగక, కాలు తీసివేసే పరిస్థితిలో తన దగ్గరకు రాగా స్టెంటింగ్, యాంజియోప్లాస్టీతో సహ సమర్థవంతమైన వాస్కులర్ సర్జరీని చేసి కాలును తొలగించకుండా విజయవంతంగా ఆపరేషన్ చేసినట్లు యశోద హాస్పిటల్స్ ప్రముఖ వాస్కులర్ సర్జన్ డా.ప్రభాకర్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చాలామంది వ్యాయామం చేయడం లేదని, గంటల తరబడి కూర్చొని కానీ, నిలబడి కానీ పనిచేస్తున్నారని వాటి మూలంగా రక్తప్రసరణ జరగక అనేక వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ప్రజలను చైతన్యం చేయడం కోసం యశోద హాస్పిటల్స్ ద్వారా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.బాల్ నర్సయ్య (67)కు తీవ్రమైన ఎడమ కాలు నొప్పి, వాపు , ఫుట్ అల్సర్ వంటి గాయాలతో బాధపడుతు అనేకమంది వైద్యుల వద్దకు వెళ్లాడని తెలిపారు. నయం కాకపోవడంతో తమ వద్దకు వచ్చాడని, వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జన్, డయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ నేతృత్వంలో ఆయనను పరిశీలించి రక్త ప్రసరణ జరగడం లేదని గుర్తించినట్లు తెలిపారు. ఖచ్చితమైన ప్రణాళిక, నిర్ధారనతో రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించగలిగామనీ తెలిపారు. ప్రజలు రోజు వ్యాయామం చేస్తే కొన్ని రకాల రోగాలను నియంత్రించ వచ్చని సూచించారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధి రాజిరెడ్డి, సురేష్, బాల్ నర్సయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరిస్తాం

- చేర్యాల ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



నవతెలంగాణ-చేర్యాల

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సీపీఐ సహకరిస్తుందని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతంలో నెలకొన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పదేండ్లు బీఆర్ఎస్ పాలనలో జనగామ నియోజకవర్గానికి చేసింది శూన్యమని, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తిరెడ్డి భూ కబ్జాలు చేశారే తప్ప ఈ ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీలు జేఏసీగా ఏర్పడి గత ఎనిమిది ఏండ్లుగా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు, వినతులు, అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ బీఆర్ఎస్ స్పందించకుం డా రెవెన్యూ డివిజన్ అంశాన్ని నీరుగార్చి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. డివిజన్ పరంగా చేర్యాల, కొమురవెల్లి సిద్దిపేటలో, మద్దూర్, దూల్మిట్ట మండలాలను హుస్నాబాద్‌లో, నియోజకవర్గం జనగామ, ఎంపీ భువనగిరి, జిల్లా సిద్దిపేట ఈ విధంగా ముక్కలు చెక్కలు చేసి కుక్కలు చింపిన విస్తారులాగా విడదీసి ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించడం కోసం ఇండియా కూటమిలో భాగమైన సీపీఐ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంలో ముఖ్య భూమిక పోషించిందని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డిలు ఎప్పటికప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేసి సలహాలు, సూచనలు ఇస్తూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో సీపీఐ పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు ఈరి భూమయ్య, గూడెపు సుదర్శన్, సిద్దిరాం భద్రయ్య, గజ్జల సురేందర్, ఎల్లయ్య, రాజు పాల్గొన్నారు.

ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

- గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం
- నవంబర్ 14వ తేదీ వరకు వ్యాధి నివారణ కార్యక్రమం



నవతెలంగాణ-జగదేవపూర్

ప్రభుత్వం అందించే ఉచిత టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి శ్వేత అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ పాడి రైతులకు అధిక నష్టం చేకూర్చే గాలికుంటు వ్యాధిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల వ్యాప్తంగా వేస్తున్న గాలికుంటు నివారణ టీకాలను రైతులు విధిగా వేయించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం నెల రోజులపాటు కొనసాగుతుందన్నారు. గ్రామంలో 8 తెల్ల, 30 నల్ల పశువులకు టీకాలను వేశామన్నారు. ఈ కార్యక్రమంలో వీఏ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్

పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ వైస్ చైర్మెన్ జకీయొద్దీన్, పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. పశు ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఈనెల 15 నుంచి నవంబర్ 14వ తేదీ వరకు గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం జరుగుతుందని స్పష్టం చేశారు. పశువుల నోటిలో, కాలిగిట్టల మధ్య పుండ్లు రావడం, జ్వరంగా ఉండడం గాలికుంటు వ్యాధి లక్షణాలని తెలిపారు. ముఖ్యంగా ఈ వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందని, మేత మేయదని దీనిని దృష్టిలో పెట్టుకొని పశు వైద్యాధికారులు, గోపాల మిత్రలను సంప్రదించి పశువులకు ముందస్తు వైద్యం చేయించడం మేలని చెప్పారు. అయితే ముందస్తు టీకా వేయడంతో పశువులను ఈ వ్యాధి నుంచి కాపాడుకోవచ్చని, దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో రైతులను చైతన్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా రాజిరెడ్డిపల్లి పశు వైద్య శిబిరంలో 48 పశువులకు గాలికుంటు నివారణ టీకా వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలమణి, శ్రీనివాస్ రెడ్డి, పశువైద్య సిబ్బంది మీనా, హాజీ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-కొండపాక

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు మీ అబ్బాయి కిడ్నాప్ అని, మీ పిల్లల మీద డ్రగ్స్ కేసు అయిందని,మీ మీద ఎయిర్పోర్ట్‌లో కస్టమ్స్ డిపార్ట్మెంట్‌లో కేసు అయిందని, సీబీఐ ఆఫీసర్ అని, మీ మీద సీబీఐ వారు కేసు చేస్తున్నారని ఫోన్ కాల్స్ వస్తే నమ్మొద్దు అన్నారు. ఇవన్నీ సైబర్ మోసగాళ్లు అమాయక ప్రజల నుంచి డబ్బు గుంజడానికి చేసే మోసపూరితమైనవి పనులు అని తెలిపారు. ప్రజలందరూ ఇటువంటి మోసపూరిత ఫోన్ కాల్స్‌ని నమ్మొద్దని, నమ్మి మీ డబ్బుని పోగుట్టుకోవద్దు అని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురి అయినపుడు 1930కి వెంటనే కాల్ చేయాలన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకై పోరాటానికి సిద్ధం కావాలి

- ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా మిగతా పథకాల అమలేది..?
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వేచరేణి గ్రామంలో మంగళవారం గ్రామ శాఖ సీపీఐ(ఎం) మహాసభ మేర్గోజు కుమార్ అధ్యక్షతన జరిగింది. మహాసభలో వెంకట మావో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఈ రెండు పథకాలు మినహా మిగతా పథకాలు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, సబ్సిడీ గ్యాస్ అదేవిధంగా ఉందన్నారు. ధాన్యానికి బోనస్ విషయంలో మాట మార్చేసి కేవలం సన్నధాన్యానికే బోనస్ ఇస్తామనడం సరికాదని దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతుకు అందే విధంగా చూడాలని, తిరిగి కొత్త రుణాలు ఇవ్వడంలో బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వీడి త్వరిత గలిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు భరోసా మాట ఎత్తడం లేదని, మిగతా పథకాలు, ధరణిలో మార్పు, మహిళలకు భరోసా రూ.12వేలు, వడ్డీ లేని రుణాలు, పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇలా మాట్లాడుకుంటూ పోతే ఎన్నో పథకాలు అమలుకు నోచుకోకుండా కేవలం ప్రకటనల ద్వారానే ఊదరగొడుతున్నారని విమర్శించారు. పథకాల అమలు కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని తమ పార్టీ నిర్వహించే పోరాటాల్లో పేద, మధ్యతరగతి ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు, యువకులు ముందుండాలని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా హామీలను ఇచ్చి కాలయాపన చేస్తూ మాట మారుస్తున్న అధికార కాంగ్రెస్ పై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. గ్రామంలో వాగుపై వంతెన నిర్మాణం పనులను చేపట్టే విధంగా, గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో గ్రామ సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా తాడూరి నర్సింహులు, గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జిగా మేర్గోజు కుమార్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, మేడిచల్మే పరశురాములు, తాడూరి శ్రీనివాస్, మీస అంజయ్య, ఏనుగుల కనకయ్య, తరిగొప్పుల రాజయ్య, బింగి యాదయ్య, నర్సింహులు, బండోజు కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల కుటుంబాలను రోడ్డుపాలు చేసిన సీఎం

- మత్స్యకారులను పట్టించుకోని రేవంత్ రెడ్డి
- మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



నవతెలంగాణ-సిద్దిపేట

మత్స్యకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి రోడ్డుపాలు చేసిందని బీఆర్ఎస్ నాయకులు, మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డాక మత్స్యకారులను పట్టించుకోవడంలేదని, మత్స్యకారులను చిన్నచూపు చూస్తున్నరని అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా, హరీశ్‌రావు ఆర్థిక మంత్రిగా రాష్ట్ర మత్స్యకారులకు ముఖ్యంగా ముదిరాజులకు పెద్దపీట వేసి, ప్రతి ఏడాది వర్షాలు పడగానే చేప పిల్లల పంపిణీ చేశారని, అదేవిధంగా సబ్సిడీ కింద ద్విచక్ర వాహనాలు, చేపల రవాణా కోసం ఫోర్ వీలర్స్ ఆటోలు, మత్స్యకార మహిళలకు చేపల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కోసం మొబైల్ క్యాంటీన్ వాహనాలు, అనేక సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. రేవంత్ రెడ్డి మత్స్యకారుల పైన, ముదిరాజుల పైన సవితి తల్లి ప్రేమను చూపిస్తూ, పైసా కూడా కేటాయించడం లేదని, నేటికి కూడా ఉచిత చేప పిల్లలు ఇవ్వకుంటే మత్స్యకారుల జీవనోపాధి ఎలా గడుస్తదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య ముదిరాజ్, రాష్ట్ర నాయకులు రెడ్డి యాదగిరి, ముదిరాజ్ రాష్ట్ర యువత అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు పడిగే ప్రశాంత్, యువ నాయకులు రాగుల రాజు, అడిగే లింగం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో రోడ్ల దుస్థితి అధ్వానం







నవతెలంగాణ-గజ్వేల్

మున్సిపల్‌లో రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉంది. ద్విచక్ర వాహనాలు వెళ్లేలేని పరిస్థితి ఉండగా కాలినడకకు అసలే అవకాశం లేదు. దీంతో మున్సిపల్ పరిధిలోని అనేక కొత్త కాలనీలో ఈ పరిస్థితి ఉన్నప్పటికీ నిధుల కొరుత మూలంగా పనులు చేయలేకపోతున్నామని పాలకవర్గం అధికారులు చెప్తున్నారు. ప్రజలకు మాత్రం తలకుమించిన భారముగా మారింది. కేవలం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి తప్ప మిగతా రోడ్ల డొల్లతనం ఉంది. గజ్వేల్‌కు మౌలిక సదుపాయాలు కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికావస్తున్న అటువైపు కన్నెత్తి చూడలేదు. పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్న ఆ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం మరో 60 శాతం చేయవలసింది. రూ.99 కోట్లతో అండర్ డ్రైనేజీ చేపట్టినప్పటికీ 50శాతం పనులు మిగిలి ఉన్నాయి. అధికారం మారడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కోరత మూలంగా అభివృద్ధి పనుల వైపు దృష్టి పెట్టడం లేదని ప్రజలు అంటున్నారు. రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్డు, లక్ష్మి ప్రసన్న నగర్, బాలాజీ నగర్, సిరి క్లీన్ ఇంకా చాలా కొత్త కాలనీలో రోడ్ల సౌకర్యం కల్పించలేకపోయారు.

శాంతి భద్రతలు సక్రమంగా ఉన్నప్పుడే అభివృద్ధి

- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి







నవతెలంగాణ-రాయపోల్

కులాల మతాల గురించి తగువులు పెట్టుకొని అభివృద్ధికి ఆటంకపరచవద్దు, శాంతి భద్రతలు సక్రమంగా ఉన్నప్పుడే అభివృద్ధి మరింత ముందుకు వెళుతుందని గజ్వేల్ ఏసీబీ పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి, మతం, కులం, వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. గ్రామాల్లో మండల కేంద్రంలో అనుకోకుండా అకస్మాత్తుగా ఆవేశంతో ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రహీముద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు, బిజెపి మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు మద్దెల స్వామి, లాలు, కర్నాల శ్రీనివాస్, ఆది వేణు, వివిధ మతాల కులాల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్ మండలంలో

కులమత బేధాలు లేకుండా ప్రజలందరూ అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉండాలని రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేధాలు లేకుండా పండగలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అసాంఘిక చర్యలకు తావులేకుండా సాంప్రదాయ బద్ధంగా అన్ని మతాల పండగలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, నాయకులు జీవన్ రెడ్డి, ఇసాక్, కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి, సాజిద్, గ్రామ యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

నవతెలంగాణ-సిద్దిపేట: గత మూడేళ్లుగా ఫీజ్ రియంబర్స్మెంట్ రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని, కోట్లల్లో అప్పుల పాలయ్యామని, బిల్డింగ్ రెంటులు కట్టలేక, స్టాఫ్‌కు జీతాలు ఇవ్వలేక అనేక అవస్థలు పడుతున్నామని, ప్రయివేటు డిగ్రీ కళాశాలలో నిరవధిక బంద్ చేస్తున్నట్లు ప్రతిభ ప్రయివేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ అన్నారు. మంగళవారం అయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా సుమారుగా 816 డిగ్రీ కళాశాలలు ప్రయివేట్ లో నడుస్తున్నాయని, వాటికి గత మూడేళ్లుగా సుమారుగా రూ.750 కోట్లు ప్రభుత్వం నుంచి బకాయలు రావాల్సి ఉన్నాయని, కానీ ఉద్దేశపూర్వకంగా వాటిని ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ బడ్జెట్‌తో నాణ్యమైన విద్యను అందిస్తూ, అనేక ఇబ్బందుల పాలవుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్క మంత్రిని, ఎమ్మెల్యేని అధికార, ప్రతిపక్ష పార్టీలను కూడా కలిసి తాము పడుతున్న ఈ ఇబ్బందులను వివరించామని, కానీ ప్రభుత్వం నుంచి ఏలాంటి కదలిక లేకపోవడం వలన, తమకు కళాశాలలు బందు చేయడం తప్ప తమ ముందు వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు. రాష్ట్ర అసోసియేషన్ సూచనల మేరకు బంద్ చేస్తున్నామని అన్నారు.

అయినాపూర్ వద్ద మార్కెట్ భూమిని కాపాడాలి

- తహసీల్దార్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రం
- సీపీఐ(ఎం) మండల నాయకులు తేలు ఇస్తారి



నవతెలంగాణ-కొమురవెల్లి

అయినాపూర్ వద్ద మార్కెట్ భూమిని కాపాడాలని సీపీఐ(ఎం) మండల నాయకులు తేలు ఇస్తారి ఉన్నతధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఇస్తారి మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 60, 61లో 5 ఎకరాల 33 గుంటల భూమిలో వడ్ల కొనుగోలు కేంద్రం కొనసాగుతుందని తెలిపారు. ఈ భూమి శివాలయ పరిధిలో ఉందన్నారు. గ్రామస్తుల ఆమోదంతో వ్యవసాయ ఉత్పత్తులైన వడ్ల కొనుగోలు కేంద్రానికి ఆరేళ్లగా వాడుతూ ఉన్నామని, ఈ భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని, రెవెన్యూ అధికారులు ఈ భూమికి హద్దురాళ్ళు ఏర్పాటు చేసి, ధరణిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పేరుతో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వుల్లంపల్లి సాయిలు, ఆ పార్టీ గ్రామ కార్యదర్శి సున్నం యాదగిరి, రసులాబాద్ గ్రామ కార్యదర్శి సుక్క ఎల్లయ్య, పాశం చంద్రయ్య, ఎండి గోరేమియా, తేలు కనకయ్య, అల్లి స్వామి, దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు

బోరుతో నీటి ఎద్దడికి అడ్డుకట్ట

- ప్రజల దాహార్తి తీర్చడానికి బోరు వేయించిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-రాయపోల్



దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రజల నీటి ఎద్దడిని అరికట్టడానికి సొంత నిధులతో బోరు వేయించడం జరిగిందని దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్, రజకుల కాలనీలో నీటి ఎద్దడి ప్రజలు నీళ్ల రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బంది తెలుసుకొని సొంత నిధులతో బోరు వేయించి ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చేయడం కోసం తనవంతు బాధ్యతగా కృషి చేయడం జరిగిందన్నారు. ప్రజా సేవ చేయడానికి పదవులే ముఖ్యం కాదని పదవి ఉన్న లేకున్నా ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.


ఫోక్సో కేసుల వివరాలు గోప్యంగా ఉంచుతున్న పోలీసులు

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూల్మిట్ట, చేర్యాల, మండలాల్లో ఇటీవల జరిగిన మైనర్ బాలికలపై జరిగిన లైంగిక దాడి ఫోక్సో కేసుల వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచడం పట్ల మండల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫోక్సో కేసులో బాధితుల పక్షాన నిలవాల్సిన పోలీసులు నిందితుల పక్షాన నిలిచి నిందితుల వివరాలను గోప్యంగా ఉంచుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫోక్సో కేసులో బాధితులకు న్యాయం జరగాలంటే పోలీసులు నిందితుల వివరాలను బహిర్గతం చేసి ఎక్కడ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫోక్సో కేసులపై గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఫోక్సో కేసుల వివరాలపై చేర్యాల సీఐ ఎల్. శ్రీను వివరణ కోరగా ఫోక్సో కేసుల వివరాలు చెప్పమని తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తి అనుమానస్పదంగా శవమై లభ్యం

- మృతుని తల, కాళ్లపై గాయాలు
- మృతదేహం వద్ద క్లూస్ టీం పరిశీలన



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన భైరగోని యాదగిరి. అనే వ్యక్తి ఈనెల 13న అదృశ్యమై మంగళవారం కూటిగల్ తూటాల మర్రి సమీపంలో తలపై, కాళ్లపై గాయాలతో అనుమానాస్పదంగా శవమై లభ్యమయ్యాడు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి క్లూస్ టీంకు సమాచారం అందించారు. క్లూస్ టీం వచ్చి మృతదేహం వద్ద క్లూస్ సేకరించారు. అనంతరం మృతదేహాన్ని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని భార్య భైరగోని లక్ష్మీ , ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .


క్రమంగా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలి

- మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి

నవతెలంగాణ-నంగునూరు

తల్లితండ్రులు వారి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో బడి ప్రారంభం రోజు హాజరు శాతం పరిశీలించారు. నర్మెట ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి కృషి చేయాలన్నారు. ఇంటి దగ్గర సెల్ ఫోన్ టీవీకి దూరంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంచి ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.


బైక్‌ను ఢీకొట్టిన కారు, ఒకరు మృతి



నవతెలంగాణ-కొండపాక

బైకును కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన దయ్యాల మల్లేశం (45) అనే వ్యక్తి సోమవారం రాత్రి బైకు పై రాజీవ్ రహదారిపై గ్రామంలోని మీసేవ వద్ద రోడ్డు దాటుతుండగా సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. దాంతో ఆయన కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్ రమేష్ చేరుకొని గాయాలకు గురైన వ్యక్తిని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాలని డాక్టర్లు సూచించారు. దాంతో ఆయన కుటుంబీకులు ఆర్‌వీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని




నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన విద్యార్థిని దర్శనాల దీక్షిత రాష్ట్రస్థాయి కథల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయుడు సరళ తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలలోని విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్రస్థాయి కథల పోటీలను హైద్రాబాద్‌లో నిర్వహించినట్లు తెలిపారు. దీనికి గాను 8వ తరగతి చదువుతున్న దీక్షిత "బాల్య వివాహము" అనే కథనానికి రాష్ట్రస్థాయి ప్రోత్సాహక బహుమతికి ఎంపిక కావడం జరిగిందన్నారు. నవంబర్ 3న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో సన్మానం, నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు పుస్తకాలను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రోత్సాహక బహుమతికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు రచ్చ జగన్, శారద, వేణుగోపాల్, బాల్‌రెడ్డి, జగదీశ్వర్, లక్ష్మి, శ్రీనివాస్, గ్రామస్థులు విద్యార్థినిని అభినందించారు.

కాంగ్రెస్ నాయకుడిని పరమార్శించిన నర్సారెడ్డి


నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణం చెందిన కాంగ్రెస్ నాయకులు షేక్ జాఫర్లను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, కనకయ్య తదితరులు ఉన్నారు.

దొరికిన హ్యాండ్ బ్యాగ్‌ను బాధితునికి అందజేత


నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రంలోని బస్ స్టాండ్‌లో సోమవారం రాత్రి బ్లూ కోర్ట్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్స్ సీహెచ్. సుభాష్, ఆర్.రవిలకు హ్యాండ్ బ్యాగ్ దొరకడంతో అందులో రూ.3 వేలు, రెండు సెల్ ఫోన్లు ఉండగా బాధితుడు ఖమ్మం పట్టణానికి చెందిన మురారి రవిగా గుర్తించి మంగళవారం చేర్యాల పోలీస్ స్టేషన్‌లో బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు కానిస్టేబుల్స్ కు కృతజ్ఞతలు తెలిపాడు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కొండపాక



(ఫైల్)

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగోల్ గ్రామంలో చోటు చేసుకుంది. కుకునూర్ పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూర్ పల్లి మండల మంగోల్ గ్రామానికి చెందిన బస్వరాజుల వెంకటేష్ (25) ఈనెల 9వ తేదిన దసరా పండగా సందర్భంగా మద్యం సేవించాడు అదే మైకంలో మందు అనుకోని పురుగుల మందు తాగడు. అది గమనించిన కుటుంబ సభ్యులు ప్రజ్ఞాపూర్‌లోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రయివేట్ ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతినికి భార్య 2 నేలల బాబు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దార్యప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


శరన్నవరాత్రులను ఘనంగా నిర్వహించాం

నవతెలంగాణ -నంగునూరు

గ్రామ ప్రజలందరి సహకారలతో దేవీ శరన్నవరాత్రులను ఘనంగా నిర్వహించామని కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కమిటీ సభ్యులు మాట్లాడారు. దేవి శరన్నవరాత్రులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కానీ సహకరించిన దాతలకు గ్రామ ప్రజలకు శరన్నవరాత్రోత్సవ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారు వారి కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలందరి ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని మనస్ఫూర్తిగా వేడుకున్నామన్నారు.

ఉపాధి హామీతో రైతులకు లబ్ధి చేకూరేలా ప్రణాళికలు

- డీఆర్‌డీఓ జయదేవ్



నవతెలంగాణ-దుబ్బాక

ఉపాధి హామీ చట్టం ద్వారా రైతుల ఆదాయం మరింత వృద్ధి చెందేలా సరికొత్త ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) జయదేవ్ స్పష్టం చేశారు. అందులో భాగంగానే పండ్ల తోటలు, పశువుల షెడ్లు, పందుల పెంపకం, కోళ్ల ఫారాలు వంటి వాటిని విస్తరించేలా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బంది తో నిర్వహించిన ఈజీఎస్ రివ్యూ మీటింగ్‌కు డీఆర్డీఓ హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని నర్సరీల్లో విత్తనాలు, మొక్కల పెంపకం, ఇతర నిర్వహణ, 2021-22 (ఈజీఎస్) లో పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈజీఎస్‌లో కూలీల బ్యాంకు ఖాతాల కేవైసీ, తదితర పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో నూతన పనుల్ని గుర్తించి తమకు నివేదిక అందజేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో 'పాంపండ్ (నీటి నిల్వ కేంద్రాలు)' లను ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు.

దళారులను నమ్మొద్దు..ఐకేపీల్లోనే వడ్లు అమ్మండి

జిల్లాలో వరి కోతలు ప్రారంభమైతున్న వేళ మండలానికి ఒక ఐకేపీ సెంటర్ ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఏ-గ్రేడ్ రకానికి క్వింటాల్ కు రూ.2320, సాధారణ రకానికి క్వింటాల్ కు రూ.2300 మద్దతు ధర..అలాగే క్వింటాలు "సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 ల బోనస్" చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. దళారులను నమ్మొద్దని, ఐకేపీల్లోనే వడ్లు అమ్మి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ, ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ, ఎంపీఓ నరేందర్ రెడ్డి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థి దశ చాలా కీలకమైనది

- సైబర్ నేరాలు,అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- గజ్వేల్ అదనపు సీఐ ముత్యం రాజు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, సోషల్ మీడియా, సినిమాలకు అట్రాక్టివ్ అయి జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ అదనపు సీఐ ముత్యం రాజు అన్నారు. మంగళవారం గజ్వేల్ ప్రగతి కాలేజీ విద్యార్థినిలకు అంటి డ్రగ్స్, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్,గంజాయి, మత్తు పదార్థాలు డ్రగ్ దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాకు, సినిమాలకు అట్రాక్టివ్ జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరగు తుందన్నారు. షీటీమ్ ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించామ న్నారు.ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాల పరిణామాల పై విద్యార్థులకు వివరించామన్నారు. సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల పై విద్యార్థులతో చర్చించామన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వెంటనే డయల్ 100 సిద్దిపేట షిటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబ ర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచు తామని తెలిపారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



నవతెలంగాణ-మర్కుక్

ప్రపంచ విద్యార్థుల దినోత్సవం పురస్కరించుకొని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, 11వ మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చేబర్తిలోమంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటాని ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అని వారి జీవన విధానం, వారి దర్శనికత ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా, మార్గదర్శకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు చదువులో ఒక లక్ష్యాన్ని మార్గం చేసుకొని బంగారు భవిష్యత్తుకు ఎదగాలన్నారు. ఆయన నీతి, నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తి నిలువెత్తు నిదర్శనం తెలుపుతూ ఒక రచయితగా, ఇంజనీరుగా, శాస్త్రవేత్తగా, రాజకీయవేత్తగా, ప్రొఫెసర్‌గా దేశానికి చేసిన సేవలు భారతీయుల గుండెలలో నిలిచిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

అభివృద్ధికి ఆటంకం కల్గించొద్దు


- తొగుట సీఐ లతీఫ్



నవతెలంగాణ-తొగుట


కులాల, మతాల గురించి తగువులు పెట్టుకొని అభివృద్ధికి ఆటంకం కలిగించొద్దని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. మంగళవారం తొగుట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రవికాంత్ రావు ఆధ్వర్యంలో వివిధ మత పెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంలో అందరూ కలసి మెలసి ఉండాలని సూచించారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉన్నప్పుడే అభివృద్ధి మరింత ముందుకు వెళుందన్నారు. జాతి, మతం, కులం, వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని అన్నారు. గ్రామాల్లో మండల కేంద్రంలో అనుకోకుండా, అకస్మాత్తుగా ఆవేశంతో ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియ చేయాలన్నారు. అన్ని మతాలను, కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. వ్యక్తిత్వం బాగుంటే మంచి ఆలోచనలు వస్తాయనివివరించారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. కుల పెద్దల దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలుపాలన్నారు. ఏ సమస్య ఉన్న 100 కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ మతాల పెద్దలు ప్రజలు ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

సీఎండీ ఆఫీస్ ముందు మహాధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తొగుట

ఆర్టిజన్ బతుకులు మారాలంటే వరంగల్ ఎన్పీడీసీఎల్ సీఎండి ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 17 వ తేదీన వరంగల్ మహాధర్నాను విజయ వంతం చేయలని కోరారు. విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ పోస్టుల్లో కన్వర్షన్ ఇచ్చిన తర్వాతనే కొత్త నోటిఫికేషన్లు వేయాలని డిమాండ్ చేశారు ఆర్టిజన్లు 15 నుంచి 20 ఏండ్లు 24 గంటల విద్యుత్ కాంతులు వస్తున్నాయంటే ఆర్టిజన్ కార్మికులు పనిచేయడం వల్లనే సాధ్యమైందన్నారు. మన హక్కులు సాధించుకునేంత వర కు పోరాటం ఆపేదిలేదన్నారు. వరంగల్ ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆఫీస్ వరంగల్ మహా ధర్నాన్నకు అత్యధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు.




నవతెలంగాణ-గజ్వేల్

ఈనెల 17న ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆఫీస్ ముందు మహాధర్నను నిర్వహిస్తున్నామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ సిద్దిపేట జిల్లా జేఏసీ చైర్మెన్ సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ పోస్టుల్లో కన్వర్షన్ ఇచ్చిన తర్వాతనే కొత్త నోటిఫికేషన్లు వేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వెన్షన్ జేఏసీ కోరుతుందన్నారు. ప్రభుత్వం అలా చేయడం లేదని నిరసిస్తూ ఈ నెల 17న వరంగల్ మహాధర్నను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్టిజనులు 15 నుంచి 20ఏండ్లు 24 గంటలు విద్యుత్ కాంతులు అందించారని గుర్తు చేశారు. కార్మికులు నిరంతరంగా పనిచేయడం వల్లే విద్యుత్ సప్లై జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైద్య విద్యార్థిని హత్య చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ చందర్




నవతెలంగాణ-సిద్దిపేట

పశ్చిమ బెంగాల్లోని ఆర్.జి.కర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిని దారుణంగా లైంగిక దాడి చేయడమే కాకుండా, హత్య చేసి రెండు నెలలుగా కావస్తున్న ఇప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దానికి నిరసనగా, పశ్చిమ బెంగాల్లో జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు గత పది రోజులుగా నిరవధికంగా నిరాహార దీక్ష చేస్తున్న కొందరు విద్యార్థులు ఆరోగ్యం విషమంగా ఉన్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐఎంఏ సిద్దిపేట అధ్యక్షులు డాక్టర్ చందర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఐఎంఏ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మమతా బెనర్జీ వ్యవహార శైలికి నిరసనగా నిరవధికంగా నిరాహార దీక్ష చేస్తున్న వైద్యులకు సంఘీభావంగా, ఐఎంఏ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 12 గంటల నిరాహార దీక్షలో భాగంగా ఐఎంఏ సిద్దిపేట శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద నిరాహార దీక్ష చేయడం జరిగిందని తెలిపారు. బాధితురాలు కుటుంబ సభ్యులకు సత్వర న్యాయం చేయాలని, పారదర్శకంగా విచారణ జరిపి, నిందితులకు వెంటనే చట్టపరమైన శిక్ష వేయాలని, వైద్యులకు పనిచేసే స్థానంలో పటిష్ట భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ గణేష్ శెట్టి, ట్రెజరర్ డాక్టర్ ప్రణీత్ కుమార్, తానా ప్రెసిడెంట్ డాక్టర్ వి వి రావు, సీనియర్ వైద్యులు డాక్టర్ ఎస్ శ్రీనివాస్, డాక్టర్ భీమేష్, డాక్టర్ వీరన్న, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ అరుణ్ సంతోష్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలి

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్

ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబా టులో ఉండడకపోవడం, సొంత నియోజకవ ర్గానికి రాకుండా ఉండటం అలాంటి నాయకునికి ఎమ్మెల్యే పదవి ఎందుకని ప్రశ్నించారు. మూడోసారి గెలిపిస్తే పది నెలలైన నియోజకవర్గానికి ఒకసారి కూడా వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోలేదని, తమ సమస్యలు ఎవరికి చెప్పుకో వాలో దిక్కుతోచని స్థితిలో ప్రజలు ఉన్నారన్నారు. కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి నియోజవర్గ అభివృద్ధికి పాటు పడ్డారని గ్లోబల్ ప్రచారం తప్ప ఎక్కడ అభివృద్ధి జరగలేదని కేవలం కాంట్రాక్టర్ల జేబులు నింపేసుకోవడం కోసమే నిధులు కేటాయించినట్లు విమర్శించారు. విద్యార్థులకు పట్టణ ప్రజలకు సౌకర్యంగా ఆర్టీసీ బస్టాండ్ నిర్మించకుండ రియల్ వ్యాపారం కోసం బస్టాండ్‌ను నాలుగు కిలోమీటర్ల దూరంలో నిర్మించి ఎందుకు పనికిరాకుండా చేశారని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

- బీజేపీ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటు తుందని బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మర్కుక్‌లో మాట్లాడుతూ అమలు కానీ హామీల కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం 9 నెలల్లో ప్రజలకు తెలిసిందన్నారు. నిరుద్యోగ సమస్య, కాం గ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీలను అమలు తదితర సమస్యపై ప్రజలల్లోకి తీసుకెళ్తామన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా రాష్ట్రంలో ప్రజల సమస్యలపై బీజేపీ పోరాటం చేస్తుందని, ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేసే పార్టీగా బీజేపీకి మంచి గుర్తింపు కార్యకర్తలు తీసుకరావాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీజేపీకి మరింత ఆదరణ పెరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అత్యధికంగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

నిరుపేద కుటుంబాలకు సాయం చేయడమే లక్ష్యం

- బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బొంగు రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

నిరుపేద కుటుంబాలకు సాయం చేయడం కోసమే బీఆర్ ఆర్ ఫౌండేషన్ నెలకొల్పామని చైర్మెన్ బొంగు రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి నరేందర్ రాష్ట్రస్థాయి కబడ్డీ ఆటగాడు ఇటీవల జాండీస్ వ్యాధి వల్ల చనిపోయాడన్న విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు. బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

బోర్డులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండపాక



మండలం ఖమ్మం పల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన బోర్డులు తొలగించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు. గ్రామంలోని సర్వే నంబర్ 1061 ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ఈ విషయాన్ని గ్రామస్తులు, మాజీ ఎంపీటీసీ యాదగిరి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సర్వే జరిపి ప్రభుత్వ భూమిని గుర్తించారు. అందులో ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిని రేపాక కనకయ్య అనే వ్యక్తి తొలగించాడని గ్రామస్తులు తహసీల్దార్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. త్రీ టౌన్ పోలీసులు మంగళవారం సంఘటన స్థలంలో విచారణ చేశారు.

ఉమ్మడి జిల్లా సమీక్షలో సిద్దిపేట సమస్యలు

- సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ

నవతెలంగాణ-సిద్దిపేట



గాంధీ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో సిద్దిపేట నియోజకవర్గ సమస్యలు, పార్టీ స్థితిగతులపై చర్చ జరిగినట్లు సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోధర్ రాజనర్సింహ, ఇంచార్జి దీపా దాస్ మున్షీ సమక్షంలో సిద్దిపేట జిల్లా, సిద్దిపేట నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితుల గురించి చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గ సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు.

దోషులను శిక్షించండి

నవతెలంగాణ-గజ్వేల్



కలకత్తాలో మహిళ వైద్యురాలి పై అమానుష ఘటన జరిగి దాదాపు 90 రోజులు గడుస్తున్న, నేటికి సరైన న్యాయం జరగకుండా దోషులకు శిక్ష పడలేదు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు మంగళవారం గజ్వేల్ పట్టణం వైద్యులు ఒక రోజు తమ ఓపీ సేవలు నిలిపివేసి నిరాహార దీక్ష చేపట్టారు. హైదరాబాదు కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ నివేదిత న్యూరో ఫిజిషియన్, గజ్వేల్ పట్టణ వైద్యులను కలసి వారిని అభినందించి, సంఘీభావం తెలియజేసి ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని కోరారు. బాధితురాలికి సరైన న్యాయం జరగాలని, న్యాయ వ్యవస్థలో కఠినమైన చట్టాలు తీసుకొని రావాలని తెలిపారు.

ఆవాలతో అబ్దుల్ కలాం చిత్రం వేసిన రామరాజు


నవతెలంగాణ-గజ్వేల్



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఆవాలతో అబ్దుల్ కలాం చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి మంగళవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జననం ఓ సాధారణమైనదే కావొచ్చు, కానీ మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేదిగా ఉండాలని ఆయన చెప్పిన మాట మరువొద్దన్నారు. ప్రపంచం గర్వించదగిన శాస్త్రజ్ఞుడు, యువతకు మార్గనిర్దేశకుడు. జీవితాంతం దేశ ప్రతిష్ఠ కోసం తపించి అసమాన దేశభక్తుడు. భారత మాజీ ప్రథమ పౌరుడు, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణానికి చెందిన బచ్చు రవి కోడలు ప్రియాంక కుమారునికి జన్మనిచ్చిన తర్వాత సోమ వారం రాత్రిమృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, వైశ్య సంఘం నాయకులు సంతోష్, దెక్కు శ్రీనివాస్, నరేష్, చాపత్త శ్రీనివాస్, ఎల్లం రాజు, సురేష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం

నవతెలంగాణ-సిద్దిపేట



మెదక్, నిజామా బాదు, కరీంనగర్, ఆదిలా బాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల కొరకు సిద్ధం కావాలని రాష్ట్ర నాయక త్వం దిశా నిర్దేశం చేసినట్లు కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ అధ్యక్షతన ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ సమీక్ష సమావేశం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జి దీపా దాస్ మున్షి, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజా నర్సింహ, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, ఎమ్మెల్యే రోహిత్ రావు, ఐసీసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షులు, ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొన్నారని తెలిపారు. సిద్దిపేటకు ఎక్కువ నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని, నూతనంగా నియమితులైన టీపీసీసీ అధ్యక్షులను సిద్దిపేట కు రావాలని ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పుంజుకొన్న విషయం వివరించడం జరిగిందన్నారు.